# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 152 | శనివారం 31-05 -2025 | పేజీలు : 12 | వెల - 3


## నైజీరియాలో వరద బీభత్సం... వంద మందికి పైగా మృతి



- నైజీరియాలో గురువారం నుంచి కుండపోత వర్షాలతో తీవ్ర వరదలు
- వరద ఉద్ధృతికి ఓ డ్యామ్ కుప్పకూలడంతో పరిస్థితి మరింత విషమం
- ఇప్పటివరకు 111 మృతదేహాలు వెలికితీసినట్లు అధికారులు వెల్లడి
- మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆందోళన
- వేలాది కుటుంబాలు నిరాశ్రయులు, సహాయక చర్యలు ముమ్మరం
- గత సెప్టెంబరులోనూ వరదల కారణంగా 30 మంది మృతి

# ఏపీలో పెట్టుబడులకు రెడ్ కార్పెట్

## సీఐఐ సదస్సులో చంద్రబాబు

- సంపద సృష్టితోనే సంక్షేమ పథకాలు సాధ్యం: సీఎం చంద్రబాబు
- పారిశ్రామికవేత్తలు సహకరిస్తేనే ఏపీ అభివృద్ధి అని వెల్లడి
- ఢిల్లీ సీఐఐ సదస్సులో ప్రభుత్వ విధానాలు వివరించిన సీఎం
- పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో దేశ గతి మార్పు
- ప్రధాని మోదీ నాయకత్వం దేశానికి ప్రధాన బలం అన్న చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్ది, పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చేందుకు తమ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, విస్తరణకు అనుకూల వాతావరణం కల్పించి, పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ పరుస్తామని ఆయన కీలక ప్రకటన







## ‘బ్రహ్మోస్’ దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు

- బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ విలవిల్లాడిందన్న మోదీ
- ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం
- యుద్ధం ఆపమని వేడుకుందని ఎద్దేవా
- పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి
- ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని వెల్లడి

# వానొస్తే.. వణుకే!



- ప్రమాదభరితంగా ఘాట్ ప్రయాణం
- వర్షాలు కురిస్తే కూలుతున్న చెట్లు
- వారం రోజుల్లో చాలా చోట్ల కూలిన చెట్లు
- రాకపోకలకు ప్రయాణికులు, వాహనదారుల ఆందోళన
- వాహనాలపై పడితే ఊహించలేని ఘోరం
- శాశ్వత ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని వేడుకోలు

పాడేరు ఘాట్ మార్గంలో వర్షం కురిస్తే చాలు ప్రయాణికులు, వాహనదారులకు ఆందోళన మొదలవుతోంది. మోస్తరు వర్షం కురిసినా ఘాట్‌లో చెట్లు కూలడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. వారం రోజుల్లోనే పాడేరు ఘాట్‌లో అనేక చోట్ల చెట్లు కూలిపోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అద ృష్టవశాత్తూ చెట్లు వాహనాలపై పడకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

**రోడ్డుకడ్డంగా కూలుతున్న చెట్లు** పాడేరు ఘాట్‌లో ఇటీవల కాలంలో చెట్లు కూలడం అధికమైంది. ఈ వారం రోజుల్లోనే మినుములూరుకు సమీపంలో రెండు చోట్ల, అమ్మవారి పాదాలు, వ్యూపాయింగ్, రాజాపురం, డైమండ్‌మార్క్ సమీపంలో అనేక చోట్ల, వంట్లమామిడికి సమీపంలో చెట్లు పడిపోయాయి.

## ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మంద కృష్ణ



- ఇటీవల పద్మశ్రీ పురస్కారం అందుకున్న మంద కృష్ణ
- ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు
- చంద్రబాబుతో మంద కృష్ణ మర్యాదపూర్వక భేటీ
- మంద కృష?ను ప్రత్యేకంగా అభినందించిన చంద్రబాబు

# ‘సుఖీభవ’ అనరే..

- ఉమ్మడి తూ.గో. జిల్లాలో అన్నదాత సుఖీభవకు రీసర్వే గండం
- గత వైసీపీ ప్రభుత్వంలో తప్పిదాలు అన్నదాతలకు శాపంగా మారిన వైనం
- సర్వే నెంబర్ల స్థానంలో తెచ్చిన ఎల్‌పీఎం నెంబర్ల విధానంలో అడ్డగోలు తప్పులు
- ఒక్కో ఎల్‌పీఎంల్లో పదులకొద్దీ రైతుల విస్తీరా?లు ఉంచేసి రీసర్వే
- ఉమ్మడి జిల్లాలో 69,327మంది పథకానికి దూరమయ్యే ప్రమాదం
- ఇప్పటివరకు 8,82,286 మంది రైతుల వివరాలు ఆన్‌లైన్ పరిశీలన పూర్తి
- మరోపక్క అర్హుల జాబితా ఖరారుకు వ్యవసాయశాఖ దాదాపుగా కసరత్తు పూర్తి
- ఈలోపు రెవెన్యూశాఖ తప్పులు సరిదిద్దకపోతే వేలల్లో నష్టపోనున్న రైతులు



మ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకానికి రీసర్వే తప్పులు తల నొప్పులుగా మారాయి. గత వైసీపీ ప్రభుత్వం చేసిన అడ్డగోలు వ్యవహారంతో వేలాది మంది అన్నదాతలు ఇప్పుడు పథకానికి దూరమయ్యే ప్రమాదం నెలకొంది. పూర్వపు సర్వే నెంబర్ల స్థానంలో కొత్తగా ఎల్‌పీఎం నెంబర్లు కేటాయించే క్రమంలో అనేక తప్పులు దొర్లడంతో రైతులు నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఒక రైతుకు ఒక ఎల్‌పీఎంకు బదులు ఒకే నెంబర్ పదుల కొద్దీ రైతులకు ఇచ్చేసి రీసర్వే పాపాలు చేయడంతో వారి పేర్లు సర్వర్లకు ఎక్కడం లేదు. ఈ తప్పులను సరిచేయాలని వ్యవసాయశాఖ అధికారులు రెవెన్యూశాఖకు వివరాలు పంపినా కనీసం ఖాతరు చేయకుండా వాటిని పక్కన పడేసింది. మరోవైపు జిల్లాస్థాయిలో అర్హుల జాబితాలను తయారు చేసి వాటిని ప్రభుత్వానికి పంపడంలో వ్యవసాయశాఖ అధికారులు నిమగ్నమైంది. ఈలోపైనా సమస్య పరిష్కారం చేయాలని రైతులు కోరుతున్నారు.

అన్నదాత సుఖీభవ పథకం జూన్‌లో అమలు చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు ప్రకటించిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చే డబ్బులతో కలిసి రైతు కుటుంబం యూనిట్‌గా ఏడాదికి రూ.20వేల చొప్పున ఈ పథ కం ద్వారా బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తామ ని సీఎం ఈ సందరరేగా స్పష్టంచేశారు. అంటే పీఎం కిసాన్ కింద కేంద్రం ఇచ్చే రూ.6వేలు, మిగిలిన రూ. 14 వేలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పథకం కింద డబ్బులు జమ చేయనున్నారు. అందులోభాగంగా పథకం అమలుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కసరత్తు మొదలుపెట్టింది. అందులోభాగంగా జిల్లాల వారీగా లబ్ధిదారుల జాబితాలను తయారు చేయాలని జిల్లాల వ్యవసాయశాఖలను ఆదేశించింది. ఈనేపథ్యంలో తమ వద్దనున్న వెబ్‌ల్యాండ్ వివరాల ఆధారంగా జిల్లాల వారీగా రైతుల వివరాల నివేదికను

# ‘సుఖీభవ’ అనరే..

అధికారులు సిద్ధం చేశారు. వీటిని రైతు సేవా కేంద్రాలు, సచివాలయాల్లో ని వీఏఏలకు, మండల వ్యవసాయాధికారులకు పరిశీలన కోసం ఇటీవల పంపారు. వెబ్‌ల్యాండ్ వివరాలను సరిచూసి తుది జాబితా రూపొందించాలని ఆదేశించా రు. ఈ క్రమంలో కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల పరిధిలో వ్యవసాయాధికారులు, సిబ్బంది ప్రస్తుతం జాబితా తయారీలో నిమగ్నమయ్యారు. మరో రెండు రోజుల్లో అర్హుల జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాల్సి ఉంది. అయితే వెబ్‌ల్యాండ్ డేటా ఆధారంగా లబ్ధిదారుల జాబితా తయారీలో ఇప్పుడు వ్యవసాయశాఖ అధికారులు తలలు పట్టు కుంటున్నారు. వేలాదిమంది రైతులకు సంబంధించి వివరాలు గందరగోళంగా ఉండడంతో వాటిని నమోదు చేయడానికి నిబంధనలు అంగీకరించక ఏంచేయాలో తెలియక వారిని పక్కన పెడుతున్నారు. దీనికంతటికి గత వైసీపీ ప్రభుత్వంలో చోటుచేసుకున్న రీసర్వే తప్పులే కారణం. అప్పట్లో రీసర్వే పేరుతో ప్రభుత్వం ఎప్పటి నుంచో ఉన్న సర్వే నెంబర్ల స్థానంలో ఎల్‌పీఎం(ల్యాండ్ పార్శిల్ మ్యాప్) నెంబర్ల వ్యవస్థ తీసుకువచ్చింది. ఈవిధానంలో రీసర్వే అనంతరం ఒక రైతుకు ఒక ఎల్‌పీఎం నెంబరు కేటాయించాల్సి ఉంది. కానీ క్షేత్ర స్థాయిలో రీసర్వే అడ్డదిడ్డంగా జరగడంతో ఎల్‌పీఎం నెంవబర్లు ఒక రైతుకు బదులు అదే నెంబరు పది మందికిపైగా రైతులకు అడ్డదిడ్డంగా కేటాయించేశారు. ఇలా వేలాదిమంది రైతులకు ఒకే నెంబరు ఇచ్చేశారు. అయితే ఇప్పుడు ఈ డేటాను ఆన్‌లైన్ చేయడంలో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఈ తప్పులతో అనేకమంది రైతులు పంట రుణాలు పొందేందుకు, ఆకాల వర్షాలు, వరదలప్పుడు వచ్చే పంట నష్టపరిహారం తీసుకునేందుకు వీలుకాక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. అటు ఉమ్మడి ఎల్‌పీఎం ఉన్న రైతులకు సైతం ఈ లబ్ధి అందకుండా పోయిం ది. అప్పటి నుంచి ఉమ్మడి ఎల్‌పీఎంలను విడదీసి ప్రత్యేక నెంబర్లు కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించినా క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియ పెద్దగా జరగడం లేదు. దీంతో వీరంతా ఇప్పుడు సుఖీభవ పథకం అమలుకు నోచుకోలేని పరిస్థితి నెలకొంది. ఆధార్ అనుసంధానంలో తప్పులు, మరణించిన వారి పేరుపై భూమి ఉన్నట్టు చూపించడం, సర్వే నెంబర్లల్లో తేడాలు సైతం చాలా ఇబ్బందికరంగా మారాయి.

**సరిచేయకుంటే ఇబ్బందులే..** వాస్తవానికి అన్నదాత సుఖీభవ ద్వారా లబ్ధి పొం దేందుకు రైతులకు సంబంధించిన అన్ని వివరాలు సక్రమంగా ఉండాలి. ఉమ్మడి ఎల్‌పీఎం ఉంటే అందు లో ఉండే రైతులకు లబ్ధి అందించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకే నెంబరు ఇద్దరు, ముగ్గురు రైతులకు వేసేందుకు ఆన్‌లైన్‌లో అవకాశం లేదు. దీంతో ఉమ్మడి ఎల్‌పీఎం నెంబర్లతోపాటు ఇతర రెవెన్యూపరమైన అంశాలను సరిచేసేందుకు వ్యవసాయశాఖ రెవెన్యూ అధికారులకు జాబితా పంపింది. ఎల్‌పీఎం సమస్యలు, సర్వేనెంబర్ల తేడాలు సరి చేయాలని కొంతకాలం కిందట పంపించింది. కానీ ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు దీనిపై అసలు దృష్టిసారించలేదు. దీంతో పథకం అమలుకు గడువు దగ్గరపడ్డా సమస్య పరిష్కారం అయ్యేలా కనిపించడం లేదు. వాస్తవానికి కాకినాడ జిల్లాలో ఇంతవరకు 2,63,416 మంది రైతుల వివరాలు ఆన్‌లైన్ చేశారు. రీసర్వే, రెవెన్యూ సంబంధిత సమస్యలున్న 17,021 మంది రైతుల వివరాలను సరిచేసి పంపించాలని తహశీల్దార్లను వ్యవసాయశాఖ అధికారులు కోరారు. కానీ ఇందులో ఇప్పటివరకు 1,169 మాత్రమే పరిష్క రించారు. అదేవిధంగా తూర్పుగోదావరి జిల్లాలో 2,52,002 మంది రైతుల వివరాలు ఆన్‌లైన్ చేయాల్సి ఉండగా, 2,17,007 మందివి మాత్రమే పరిశీలన పూర్తయ్యాయి. రీసర్వే, రెవెన్యూ సంబంధిత సమస్యలున్న 11,932 మంది రైతుల వివరాలను సరిచేయాలని రెవెన్యూశాఖకు పంపారు. ఇందులో ఇంతవరకు 2,141మాత్రమే పరిష్కారమయ్యాయి. అలాగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇప్పటివరకు 3,67,049 మంది రైతుల వివరాలకుగాను 3,66,868 మందివి మాత్రమే పరిశీలన పూర్తయ్యాయి. ఇంకా 40,374 మంది రైతుల సమస్యలను రెవెన్యూ అధి కారులు పరిష్కరించాల్సి ఉండగా, అందులో 2,011 మాత్రమే పరిష్కారమయ్యాయి. ఇలా సరిచేసిన రైతు లకు మాత్రమే అన్నదాత సుఖీభవ అందే అవకాశం ఉంది. లేదంటే అభ్యంతరాలు పెండింగ్‌లో ఉన్న అన్న దాతలకు ప్రయోజనం దక్కే అవకాశం ఉండదు.

**కసరత్తు మొదలు..**

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు వీలుగా రెవిన్యూ సమస్యలను వేగంగా పరి ష్కరించాలని రైతులు కోరుతున్నారు. లేదంటే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 69,327 మంది రైతులు పథకానికి దూరం కానున్నారు. వాస్తవానికి గత వైసీపీ హయాంలో వివిధసాకులతో రైతు భరోసా కింద లబ్ధిపొందే వారి సంఖ్యను అడ్డంగా కుదించేశారు. ఏటేటా వివిధ నిబంధనల పేరుతో లబ్ధిదారులను తగ్గించేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం మాత్రం సుఖీభవ పథకానికి ఎలాంటి కోతలు లేకుండా వెబ్‌ల్యాండ్ ఆధారంగా కుటుంబం యూనిట్‌గా ప్రతి రైతుకి పథకం అందించేలా అధికారు లను ఆదేశించింది. ఈనేపథ్యంలో రాష్ట్రస్థాయి నుంచి పంపిన వెబ్‌ల్యాండ్ డేటా ఆధారంగా జాబితాను తయారు చేసి రెండు రోజుల్లో కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు నుంచి ప్రభుత్వానికి జాబితా పంపనున్నారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మరోసారి తనిఖీ చేయనుంది. ఆ తర్వాత లబ్ధిదారుల జాబితాలను మళ్లీ జిల్లాలకు పంనుంది. ఈ జాబితాలను రైతుసేవా కేంద్రాల ద్వారా ప్రదర్శించి త్వరలో అభ్యంతరాలు స్వీకరిస్తా రు. ఆతర్వాత తుది జాబితా రూపొందించి పథకం డబ్బులను రైతుల ఖాతాలకు జమ చేస్తారు.

## నైజీరియాలో వరద బీభత్సం... వంద మందికి పైగా మృతి

పశ్చిమాఫ్రికా దేశం నైజీరియాలో భారీ వర్షాలు, వరదలు తీవ్ర విషాదాన్ని సృష్టించాయి. గురువారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీనికి తోడు ఓ భారీ డ్యామ్ కుప్పకూలడంతో వరద ఉద్ధృతి ఊహించని విధంగా పెరిగి, పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా ఇప్పటివరకు 111 మంది మృతి చెందినట్లు అధికారిక వర్గాలు ధృవీకరించాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. నైజీరియాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. భారీ వరదల ప్రవాహానికి ఇళ్లు, వాహనాలు కొట్టుకుపోయాయి. అనేకమంది నివాసాలు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం సాయంత్రం నాటికి 111 మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీశాయి. వేలాది మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నైజీరియాకు ఇలాంటి వరదలు కొత్తేమీ కాదు. గత ఏడాది సెప్టెంబరులో కూడా ఇలాంటి భయానక వరదల కారణంగా ఆనకట్టలు తెగిపోయి సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో కూడా లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. దేశంలో ఇప్పటికే బోకో హరామ్ వంటి ఉగ్రవాద సంస్థల కార్యకలాపాల వల్ల మానవతా సంక్షోభం నెలకొంది. తాజా వరదలు ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

వాతావరణ మార్పుల కారణంగానే నైజీరియా తరచుగా తీవ్ర వరదలను ఎదుర్కొంటోందని, స్వల్ప వ్యవధిలోనే అధిక వర్షపాతం నమోదై భారీ నష్టాన్ని కలిగిస్తోందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుత వర్షాలు కూడా అదే కోవలోకి వస్తాయని, ఒక్కసారిగా కుండపోత వర్షం కురవడంతో ఊహించని స్థాయిలో వరదలు సంభవించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టినా, నష్టం తీవ్రత ఎక్కువగా ఉండటంతో సాధారణ పరిస్థితి నెలకొనడానికి సమయం పట్టే అవకాశం ఉంది.

# ఏపీలో పెట్టుబడులకు రెడ్ కార్పెట్

చేశారు. ఢిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) వార్షిక సదస్సులో పాల్గొన్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వ నూతన పారిశ్రామిక విధానాలను, భవిష్యత్ ప్రణాళికలను ప్రముఖ పారిశ్రామికవేత్తల ముందు ఆవిష్కరించారు.

**ఏపీ పెట్టుబడులకు స్వర్గధామం సీఎం భరోసా** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం. పారిశ్రామికవేత్తలకు అవసరమైన అన్ని అనుమతులను సత్వరమే అందించి, ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ ద్వారా వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తాం అని చంద్రబాబు స్పష్టం చేశారు. గతంలో ‘ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ అనే నినాదంతో ముందుకు వెళ్లామని, ఇప్పుడు దానిని మరో మెట్టు ఎక్కించి, వేగవంతమైన అనుమతులు, ప్రోత్సాహకాలతో పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో సంపద సృష్టి జరిగితేనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని, ఈ సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే చోదకశక్తి అని ఆయన అభివరి?ంచారు.

**కీలక ప్రాజెక్టులు ఉజ్వల భవిష్యత్తుకు సంకేతాలు** రాష్ట్రంలో రాబోయే కీలక ప్రాజెక్టుల గురించి చంద్రబాబు వివరిస్తూ, అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ‘క్వాంటం వ్యాలీ’ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది సాంకేతిక రంగంలో రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో టీసీఎస్ కార్యకలాపాలు, ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ఉత్పత్తి త్వరలోనే ప్రారంభం కానున్నాయని, గూగుల్ వంటి ప్రఖ్యాత సంస్థ కూడా విశాఖకు రానుందని వెల్లడించారు. ఇవి యువతకు వేలాది ఉద్యోగావకాశాలు కల్పిస్తాయని అన్నారు.

**గ్రీన్ ఎనర్జీ ఏపీ అగ్రగామి** హరిత ఇంధన (గ్రీన్ ఎనర్జీ) రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు అపార అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. “సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ వంటి అన్ని విభాగాల్లోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. ఇప్పటికే రూ.5 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు ఏడాది కాలంలోనే మాకు అందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా దాదాపు నాలుగున్నర లక్షల ఉద్యోగాలు లభిస్తాయి” అని ఆయన వివరించారు. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిలో రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.




**పారిశ్రామిక పార్కులు సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక పారిశ్రామిక పార్కు చొప్పున మొత్తం 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాలనేది తమ లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. మైనింగ్, టూరిజం రంగాల్లో కూడా పెట్టుబడులకు పుష్కలమైన అవకాశాలున్నాయని, రతన్ టాటా సహకారంతో ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు కానుందని తెలిపారు. “ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నదే నా ఆకాంక్ష. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పారిశ్రామికవేత్తల సహకారం అత్యంత అవసరం” అని ఆయన పిలుపునిచ్చారు.

**మోదీ నాయకత్వం దేశానికి దిక్సూచి** ఈ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని, ఆయన నాయకత్వ పటిమ దేశానికి ఒక ప్రధాన బలమని కొనియాడారు. దివంగత ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయని, తాను కూడా 1990లలో ఇంటర్నెట్ విప్లవాన్ని అందిపుచ్చుకున్న తొలితరం నాయకులలో ఒకడినని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చేసిన ఈ కీలక ప్రకటనలు, రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుపై నూతన ఆశలు రేకెత్తిస్తున్నాయి. పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు, ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ త్వరలోనే దేశ పారిశ్రామిక పటంలో అగ్రస్థానానికి చేరుకుంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ‘బ్రహ్మోస్’ దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు:

భారత బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ తర్వాత మూడు వారాలకు, నేడు కాన్పూర్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలతో పాకిస్థాన్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు.

రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల నుంచి భారత సైనిక దళాల పరాక్రమం వైపు ప్రసంగాన్ని మళ్లించిన ఆయన, “మనం పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం” అని ప్రకటించారు. “మన సాయుధ బలగాల వీరోచిత చర్యలతో పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవాల్సి వచ్చింది” అని వెల్లడించారు.

కాన్పూర్ ప్రసంగంలో, ఆపరేషన్ సిందూర్ భారతదేశ ‘సైనిక శక్తి’ని ప్రపంచానికి చాటిచెప్పిందని ప్రధాని ఉద్ఘాటించారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణి గురించి ప్రత్యేకంగా ప్రశంసించారు. “బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్ సైన్యానికి నిద్రలేని రాత్రులను మిగిల్చింది” అని ఆయన పేర్కొన్నారు. భారత క్షిపణులు – మే 9, 10 తేదీల రాత్రులలో ప్రయోగించినవి – తమ దేశంలోని అనేక లక్ష్యాలను ఛేదించాయని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ధృవీకరించిన నేపథ్యంలో ప్రధాని మోదీ బ్రహ్మోస్ గురించి ప్రస్తావించడం గమనార్హం. బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణుల దాడి పాక్ సైన్యాన్ని అప్రమత్తం చేసిందని అజర్‌బైజాన్‌లో షరీఫ్ వ్యాఖ్యానించారు. బ్రహ్మోస్ దాడికి కొద్దిసేపటి ముందే పాకిస్థాన్ కూడా దాడికి సిద్ధమైందని ఆయన తెలిపారు. మే 10వ తేదీ తెల్లవారుజామున బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణులు పాకిస్థాన్‌లోని కీలకమైన నూర్ ఖాన్ వైమానిక స్థావరం, ఇతర లక్ష్యాలను తాకినట్లు షరీఫ్ అంగీకరించారు.

## ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మంద కృష్ణ

పద్మశ్రీ పురస్కార గ్రహీత, ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షుడు మందక ృష? మాదిగ నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. వీరి భేటీ దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. ఇటీవల భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రతిషా‘త్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న మందక ృష? మాదిగను ఈ సందర ్భరేగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక న్యాయం కోసం మందక ృష? మాదిగ చేస్తున్న క ృషిని ప్రస్తావించారు. అనంతరం, ఇరువురు నేతలు ఎస్సీ వర్గీకరణ ఉద్యమ ప్రస్థానం గురించి చర్చించుకున్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ ఉద్యమంలోని కీలక ఘట్టాలను, ఎదురైన సవాళ్లను, గత అనుభవాలను వారు గుర్తు చేసుకున్నారు. వర్గీకరణ సాధన కోసం జరిగిన పోరాటాలు, ఆనాటి పరిస్థితులపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు.

# వానొస్తే.. వణుకే!

విషయం తెలిసిన వెంటనే రోడ్ల, భవనాల శాఖ సిబ్బంది, పోలీసులు వెళ్లి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగిస్తున్నారు. అంతవరకు ట్రాఫిక్ నిలిచిపోతోంది. దీంతో వర్షం పడితే ఘాట్ రోడ్డులో ఏ క్షణంలో ఎటువంటి సమస్య వస్తుందోననే అటు ప్రయాణికుల్లోను, ఇటు అధికార యంత్రాంగంలోను ఆందోళన మొదలవుతోంది. ఘాట్‌లో చెట్లు, కొండచరియల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**ఘాట్‌లో పది కిలోమీటర్ల పరిధిలోనే..** పాడేరు ఘాట్ రోడ్డు 25 కిలోమీటర్లుండగా దానిలో కేవలం పది కిలోమీటర్ల పరిధిలోని చెట్లు కూలడం, కొండచరియలు విరిగిపడడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రధానంగా అమ్మవారి పాదాలు నుంచి వంట్లమామిడి గ్రామం వరకు ఉన్న పది కిలోమీటర్ల ఘాట్ మార్గంలోనే ఈ పరిస్థితులున్నాయి. ఘాట్‌లో వ్యూపాయింట్, రాజాపురం, డైమండ్ మార్క్ సమీప ప్రాంతాల్లోనే చెట్లు విరిగిపడి రోడ్డుకు అడ్డంగా పడుతున్నాయి. అలాగే వ్యూపాయింట్‌కు సమీపంలో ఉన్న రెండు మలుపులు వద్ద భారీ వర్షం కురిస్తే, అక్కడ వరద నీరు నిల్వ ఉండడంతోపాటు కొండ పైనుంచి కిందకు బురద వచ్చి పడుతుంది. ఆ సమయంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనాల డ్రైవర్లు అంటున్నారు. దీంతో వర్షాలు కురిసినపుడు ఘాట్‌లో రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు, వాహనాల డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తే పరిష్కారం లభిస్తుందనే వాదన బలంగా వినిపిస్తుంది.

**ఘాట్ మార్గాల్లో భద్రతకు ఏమి చేయాలంటే..** 8 ఘాట్‌లో చెట్లు, కొండచరియల కారణంగా ప్రమాదకరంగా ఉన్న మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాలి. 8కూలేందుకు సిద్ధంగా, ప్రమాదకరంగా ఉన్న చెట్లను తక్షణమే తొలగించాలి. 8వర్షం నీరు రోడ్డుపైకి రాకుండా ఘాట్‌కు కొండ వైపున డ్రైన్లు నిర్మించాలి. 8ఘాట్‌లో రోడ్డుపై నుంచి నీరు ప్రవహించకుండా అవసరమైన చోట్ల పైపు కల్వర్టులను నిర్మించాలి.

## మహానాడు వైఎస్ కుటుంబానికి చెంపపెట్టు



‘వైఎస్ కుటుంబానికి కడప జిల్లా కంచుకోట అని ప్రగలాలు పలికే వైసీపీ ఉత్తర కుమార నాయకులకు చెంపపెట్టులా... కడపలో మహానాడు అదుతేంగా జరిగింది. పార్టీ ఆవిరావేం నుంచి జరిగిన మహానాడులు అన్నింటినీ మించి కడప మహానాడు విజయవంతం అయింది’ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఇక్కడ పాత్రికేయుల సమావేశంలో ఆయన మంత్రులు, ఎంఎల్‌సీలు, ఎమ్మెల్యేలతో కలసి మాట్లాడారు. ‘రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన చేపట్టి సంవత్సరం అవుతోంది. ప్రజలకు సీఎం చంద్రబాబు పట్ల అపారమైన నమ్మకం ఉందని మహానాడు సభ నిరూపించింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ప్రతిపాదించిన ఆరు శాసనాలు భవిష్యత్తులో పార్టీని బంగారు బాటలో నడిపించేందుకు ఎంతగానో దోహదపడతాయి. మహానాడును విజయవంతం చేసిన ఉమ్మడి కడప జిల్లా పార్టీ నాయకులకు, ప్రత్యేకించి కార్యకర్తలు, ప్రజలు, అభిమానులకు ఈ సందర ్భరేగా ప్రత్యేక ధన్యవాదాలు’ అని పల్లా అన్నారు.

# రోహిణి రివర్స్

ఈ ఏడాది జిల్లాలో విచిత్ర వాతావరణం నెల కొంది. రోహిణి కార్తె వచ్చినా ఎండల తీవ్రత అంతగా లేకపోవడమే కాక వాతావ రణం చల్లబడింది. సాధారణంగా రోహిణి కార్తెలో రోళ్లు పగిలే ఎండలు కాస్తాయన్న నానుడికి అనుగుణంగా ఏటా అదేస్థా యిలో ఎండలు ఉంటాయి. అయితే ఈసారి అందుకు పూర్తి భిన్నమైన పరి స్థితి నెలకొంది. వేసవి ముగింపు సమ యంలో వచ్చే ఈ కార్తెలో ఏడాది మొత్తం మీద అత్యధిక ఉషో?గ్రతలు నమోదవు తాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఈ కార్తెలో 42 నుంచి 45 డిగ్రీల గరిష‘ ఉషో?గ్రతలు నమోదవుతాయి. ఆలాంటిది ఈ ఏడాది ఎండల తీవ్రత లేకపోవడమే కాక గరిష‘ ఉషో?గ్రతలు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. ఈనెల 25 నుంచి రోహిణి కార్తె రాగా ఒంగోలు నగరంలో 35 డిగ్రీల లోపునే గరిష‘ ఉషో?గ్రతలు ఉంటున్నాయి. అంటే సాధారణం కన్నా ఐదారు డిగ్రీలు తక్కువ. అలాగే అత్యధిక ఉషో?గ్రతలు (42 నుంచి 45 డిగ్రీలు) నమోదయ్యే పలు మండలాల్లో సైతం ప్రస్తుతం 38 డిగ్రీల లోపుగానే ఉంటున్నాయి.

**విస్తారంగా వానలు** ఈ ఏడాది రోహిణికార్తె వచ్చే నాటికే జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిశాయి. పలు మండలాల్లో సాధారణం కన్నా రెండు నుంచి నాలుగు రెట్లు అధికంగా వానలు పడ్డాయి. జిల్లాలో మే నెల సాధారణ వర్షపాతం 53.0 మి.మీ. కాగా ఈనెల 27 నాటికే 103.10 మి.మీ. సగటు వర్షపాతం నమోదైంది. రోహిణి కార్తె వచ్చే నాటికే దాదాపు 100 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. కార్తె వచ్చిన రోజు రాత్రి కూడా జిల్లాలో భారీవర్షం కురిసింది. పశ్చిమ ప్రాంతంలోని గిద్దలూరు, రాచర్ల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, వైపాలెం, దోర్నాల త్రిపురాంతకం, పుల్లలచెరువు, పామూరు, దొనకొండ, కనిగిరి, కంభంలతో పాటు తూర్పు ప్రాంతంలోని కొండపి, పొన్నలూరు, చీమకుర్తి, సింగరాయకొండ, అలాగే దర్శి, తాళ్లూరు, కురిచేడు తదితర మండలాల్లో రెట్టింపు నుంచి నాలుగు రెట్లు అధిక వర్షం కురిసింది.

**పదునెక్కిన భూములు** జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో కూడా సాధారణం, అలాగే అధికంగా వాన కురిసింది. దీంతో చాలా ప్రాంతాల్లో భూములు పదునెక్కాయి. దీంతో రైతాంగం తొలకరి సాగుకు ఉపక్రమించింది. జూన్ ఆరంభం నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం లెక్క. కాగా అంతకు ముందే వర్షాలు పడితే తొలకరి పంటలైన నువ్వు, సజ్జ, పెసర, జనుము, జీలుగ, పిల్లిపెసర, జొన్న వంటి పచ్చిరొట్టతోపాటు పశుగ్రాస పంటలను రైతులు వేస్తారు. అయితే విస్తారంగా వానలు పడటంతో పలుచోట్ల తొలకరి పైర్లతోపాటు ఖరీఫ్ పంటలను కూడా కాస్తంత ముందుగానే వేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. అధిక ప్రాంతాల్లో అందుకు వీలుగా ప్రస్తుతం దుక్కులను సిద్ధం చేస్తున్నారు. కొన్నిచోట్ల నువ్వు చల్లుతుండగా పెసర, సజ్జ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బోర్ల ద్వారా నీరు సౌకర్యం ఉన్నచోట్ల పత్తి, బొప్పాయి సాగుకు ఉపక్రమించారు. మొత్తంగా జిల్లాలో వేసవి తీవ్రత పోయి సాగు వాతావరణం రోహిణి కార్తెలో కనిపిస్తోంది. పశ్చిమ ప్రాంతంలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది.



# తాగునీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ తొలగింపు






## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు ....**నగరంలో తాగునీటిని ఎవరైనా వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య కొళాయి కనెక్షన్ తొలగించడం జరుగుతుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ప్రకాష్ నగర్, సంకల్‌బాగ్, ధర్మపేట, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రకాశ్ నగర్ నందు మున్సిపల్ తాగునీటితో కొందరు రహదారులను శుభ్రం చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత గృహాల ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో డిఈఈ మనోహర్ రెడ్డి తాగునీటిని వృథా చేస్తున్న ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించారు. అదేవిధంగా కమిషనర్ పరిమళ నగర్, ప్రభుత్వ ఆసుపత్రిల్లోని అన్న క్యాంటీన్‌లను పరిశీలించారు. ఆహార నాణ్యత ప్రమాణాలు, శుభ్రత పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి, నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నామని, అయితే దీనిని కొందరు ఇంటి అవసరాలకు వినియోగించుకోకుండా, వాహనాలను, రహదారులను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్‌లకు వాడడం మంచిది కాదన్నారు. ఇది ఏమాత్రం సబబు కాదని, వాటికి ఇతర నీటిని వినియోగించుకోవాలని సూచించారు. నగరంలో వేసవి తీవ్రత ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, కొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు రోజులకు నీటిని అందించిన దాఖలాలు సైతం ఉన్నాయన్నారు. ఇప్పటికి కొన్ని కాలనీలకు ప్రతిరోజూ నీళ్ళు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, దీనిని కొందరు గ్రహించకపోవడం బాధాకరమన్నారు. నీళ్ళు ప్రాణాధారమని, వాటిని వృథా చేస్తే భావితరాలకు కన్నీరే మిగులుతాయన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తాగునీటిని వాహనాలు, రహదారుల శుభ్రత, గార్డెనింగ్‌లకు వినియోగించరాదని పేర్కొన్నారు. ట్యాబ్‌లను ఓపెన్ చేసి వదిలేయడం, ఇంటి ఓవర్ హెడ్ ట్యాంకులకు ఓవర్ ఫ్లో చేసి నీటిని దుర్వినియోగం పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, ట్యాబ్ కనెక్షన్ తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పగ్గాలు మన చేతిలో ఉంటే.. పయాణం.. గమ్యం



**ఆధ్యాత్మిక వెలుగు మే 30 పల్లె వెలుగు ప్రతినిధి** "ఈ శరీరాన్ని విడిచిపెట్టకముందే... అంటే జీవించి ఉన్నప్పుడే కామం, క్రోధం లాంటి ఉద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. అలా చేసిన సాధకుడే యోగి. అతనే సుఖంగా ఉంటాడు" అని శ్రీక ృష?డు భగవద్గీతలో చెప్పాడు. అలాంటి స్థితిని సాధించాలంటే సంతోషం, దుఃఖంతో సహా అన్ని భావోద్వేగాల మీద మనకు అదుపు ఉండాలి. కానీ చాలాసార్లు వాటిని వేరే వ్యక్తులు మన భావోద్వేగాలను అదుపు చేస్తూ ఉంటారు. వారి ప్రభావానికి మనం లోనవుతూ ఉంటాం. దీనివల్ల అంతిమంగా మనకు కలిగేది దుఃఖమే. కాబట్టి 'భావోద్వేగాల కళ్ళాలు మన చేతుల్లో ఉన్నాయా? ఇతరుల చేతుల్లో ఉన్నాయా?' అనేది ఆత్మవిశ్లేషణ చేసుకోవాలి. అంతా మన అదుపులోనే ఉందని భావిస్తూ ఉంటాం. కానీ తరచుగా అవి ఇతరుల చేతుల్లో ఉంటాయి.

## వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 30** ప్రొద్దుటూరు నియోజకవర్గం,సంజీవ్ నగర్ కు చెందిన రొక్క రూకల నాగభూషణం గారి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న లిడా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి వెలవలి నవీన్ కుమార్ రెడ్డి, కాకర్ల షణ్ముఖ రెడ్డి

# పేదలకు ఇళ్ల స్థలాలు దక్కింతవరకు ఉద్యమాలు ఆగవు



**నంద్యాల ప్రతినిధి. మే 30 . పల్లె వెలుగు ):**అర్హులైన నిరుపేదలు ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిశీలించి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించేందుకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతూసిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు జూన్ 2 వ తేదీ జిల్లాలోని అన్ని మండలాలో గతంలో ఇచ్చిన అర్జీ దారులతో మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు.పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు జూన్2 వ తేదీ మండల కార్యాలయం ఎదుట జరుగు ధర్నా వాల్ పోస్టులు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. పి సుంకయ్య. మోటారాముడు. సిపిఐ పట్టణ కార్యదర్శి కే.ప్రసాద్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు. సంజీవులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ కార్యదర్శి. డి శ్రీనివాసులు. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు గోస్పాడు మండల కార్యదర్శి జి. హరినాథ్ సహాయ కార్యదర్శి. జిలాని భాష పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలు చేయడంలో భాగంగా ప్రతి పేదవాడికి పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో,3 సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ సంవత్సర కాలం అయినా అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు.రాష్ట్ర. జిల్లాలో రెవెన్యూ ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య కారణంగా ప్రభుత్వ భూములు లక్షలాది ఎకరాలు భూములు భూ కబ్జాల కు గురయి నాని వాటిపై ప్రభుత్వ అధికారులు మౌనం వీడడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ భూములను గుర్తించి ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటాల ద్వారా నిర్వహించి ప్రతి పేదవాడికి నివాస స్థలం ఏర్పాటు చేస్తామని జిల్లా వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలకే ఇచ్చిన అర్జీ లను పరిశీలించి ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

## తేటతేనియలొలుకు తెలుగు - శ్రీకృష్ణ దేవరాయలు



**మంత్రాలయం మే30 పల్లె వెలుగు (ప్రతినిధి)** భాష తెలుగు అంటే కేవలం ఒక భాష కాదు, అది రాజభాషగా ఉపయోగించిన చక్రవర్తులు. గౌతమీపుత్ర శాతకరి? పేరు తెలుగు గర్వానికి నిదర్శనం. విజయనగర సామ్రాజ్యం తెలుగు వెలుగుల యుగం శ్రీక ృష?దేవరాయల పాలనలో తెలుగు సాహిత్యం, కళలు, ఆర్థిక వ్యవస్థలు అదుతేంగా అభివ ృద్ధి చెందాయి. ఆయనే ఆముఖమాల్యద రచించిన మహాకవి కూడా. దేశభాషల అందు తెలుగు లెస్స అనే పలుకు అప్పుడే పుట్టింది. తెలుగు సాహిత్యం శతాబ్దాల ప్రకాశం. నన్నయ్య, తిక్కన్న, ఎర్రప్రగడ నుండి విశ్వనాథ, శ్రీశ్రీ వరకు తెలుగు సాహిత్యం అనేక కవులను,రచయితలను ప్రసవించింది. ప్రతి శతాబ్దానికీ మనభాష గొప్ప పండితులను అందించేది. స్వాతంత్ర్య పోరాటంలో తెలుగువీరులు అల్లూరి సీతారామరాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి తెలుగువాళ్ళు బ్రిటిష్ సామ్రాజ్యానికి కంటిమీద కునుకులేకుండా చేసారు. వారి త్యాగం మనచరిత్రలో అక్షరాలా చిరస్థాయిగా నిలిచిపోయింది. తెలుగు ప్రజల ఆధునిక పయనం ఇంజినీరింగ్, సైన్స్, రాజకీయాలు, సినిమా, సాంకేతిక రంగాల్లో తెలుగు వారసత్వం సాగే గొప్ప పేరు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు భారత సంస్కృతిని ప్రసారం చేస్తున్నారు. సమాప్తి: తెలుగు చరిత్ర అంటే చీకటి మూలల్లో ఉన్న తారలు కాదు, అది వెలుగుతున్న జ్యోతి. మనం తెలుగు వారమని గర్వపడాలి, తెలుగుని ప్రేమించాలి, మన చరిత్రని తదితరులకు చెప్పాలి.తేటతేనియలొలుకు తెలుగు భాష

# పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి



## -నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహా యాదవ్

**నంద్యాల ప్రతినిధి. మే 30 . పల్లె వెలుగు ):**జూన్ నెల 12వ తారీకు నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు జంగిటి లక్ష్మి నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో జరిగే జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి వస్తున్నారు. ఈ సమావేశం ఉదయం 9 గంటలకు నంద్యాల పట్టణములో సూరజ్ గ్రాండ్ హొటల్ లో జరుగును కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు అందరు కూడా తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం.పాణ్యం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశం లో నంద్యాల జిల్లా అధ్యక్షుడు జె. లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆంధ్రప్రదేశ్ లో కూటమీ ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని, రాష్ట్రములో రైతులు, పేదలు, నిరుద్యోగులు, సామాన్య మధ్య తరగతి వాళ్ళు, ఉద్యోగులు అనేక మంది ఇబ్బందులకు గురి అవుతున్నారని, వీరి సమస్యలనుపరిష్కరించడములో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. ఈ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడానికి మా రాష్ట్ర అధ్యక్షురాలు జిల్లాల పర్యటన చేపట్టిన దని, అందులో భాగంగా కార్యకర్తలను సిద్ధం చేయడానికి, వారికి భరోసా ఇవ్వడానికి జిల్లా కార్యవర్గ సమావేశాల కు హాజరు అవుతున్నారని వారు అన్నారు.కావున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో డోన్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి,శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జి ఇస్మాయిల్ నంద్యాల జిల్లా డిసేసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్ధన్, హెచ్. బాలస్వామి,రాష్ట్ర బిసి సెల్ నాయకులు బోయ రమణ, డిసిసి ప్రధాన కార్యదర్శి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు 55వ ఆవిర్భాదినోత్సవం




**బేతంచెర్ల మే 30 ( పల్లె వెలుగు ).** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు చేయు అవసరం ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద,సిఐటియు 55వ ఆవిరావే దినోత్సవాన్ని వేడుకగా, సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు సంజీవ నాయుడు ఆధ్వర్యంలో జెండా ఆవిజష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు మాట్లాడుతూ 2014 నుంచి మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను మరింత దూకుడుగా అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని, ఈ విధానాలను అడుగడుగునా అడ్డుకోవడంలో సిఐటియు కీలకపాత్ర పోషిస్తుందని వారన్నారు. కోల్, ఆయిల్, విద్యుత్, పోర్టులు, రైల్వేలు నూరు శాతం అమ్మకాలు సాధ్యం కాక ముక్కలు చేసి అమ్మే,నేషనల్ మోనిటైజేషన్ పద్ధతికి బిజెపి ప్రభుత్వం తెరలేపిందని వారు విమర్శించారు. బ్యాంకులు, ఇన్సూరెన్స్, ఐపిఓకు పెట్టే బండారం బయటపడిందని కేంద్ర ప్రభుత్వ విధానాలకు ప్రతిఘటన పెరుగుతుందని వీటిని అణిచేందుకు లేబర్ కోడ్స్, మూడు క్రిమినల్ చట్టాల సవరణను కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిందని అన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హరి ప్రసాద్, ధనుంజయ, నరసింహులు, తిరుమలేశు, జలంధర్, చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు వెంకటరమణ, టింగు, నాగరాజు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు



**నంద్యాల ప్రతినిధి. మే 30 .పల్లె వెలుగు ):**రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో రెన్యువల్ చేసిన అక్రిడేషన్ కాల పరిమితి మే 31వ తేదీ నాటికి ముగుస్తున్న నేపథ్యంలో మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.

## కాళేశ్వరం ప్రాజెక్టును చైనా త్రీ గోర్జెస్ డ్యామ్‌తో పోల్చిన కేటీఆర్

బలమైన నాయకత్వం, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే దృఢ సంకల్పం ఉంటే ఎంతటి ప్రగతినైనా సాధించవచ్చని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తమ తొమ్మిదేళ్ల పాలనా కాలంలో తెలంగాణ సాధించిన విజయాలు కేవలం దేశానికే పరిమితం కాకుండా, ప్రపంచ దేశాలకు సైతం ఒక నమూనాగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న 'బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025' సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్యం?' అనే అంశంపై ఆయన ప్రధాన ఉపన్యాసం చేశారు.

# కౌన్సిలర్లు సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలి

**నంద్యాల ప్రతినిధి. మే 30 .పల్లె వెలుగు ):**నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వీధి కుక్కల సహిత విహారం గురించి,దోమల గురించి,లేవనెత్తి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ కౌన్సిలర్లకు తెలియజేశారు.విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సంఘం పట్టణ కన్వీనర్ సుశీలమ్మ నాయకులు రవి పాల్గొన్నారు.అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో వీధి కుక్కలు పిచ్చి కుక్కలు సైర విహారం చేస్తూ పిల్లలను వృద్ధులను మహిళలను విచక్షణారహితంగా కరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.ఈమధ్య బేతంచర్ల లో ఒక పిల్లవాడిని వీధి కుక్కలు చీల్చి చంపడం జరిగింది.మన నంద్యాల పట్టణంలో అనేకమార్లు అనేక సంవత్సరాలుగా అన్ని వార్డులలో పిల్లలను మహిళలను విచక్షణారహితంగా కరవడం వారు ప్రభుత్వ హాస్పిటల్ లో చేరి చికిత్స చేయించుకోవడం జరిగింది .అయినా ఈ సమస్యపై అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.వీధి కుక్కల పిచ్చికుక్కల గురించి ఎన్నిసార్లు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలు చేసి కలెక్టర్ కి మెమొరాండాలు ఇచ్చిన ఫలితం లేదు.అదేవిధంగా పట్టణంలో దోమలు విపరీతంగా వృద్ధి చెంది పట్టణ ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పుడు వర్షాలు మొదలైనవి దోమల వల్ల ప్రజలకు డెంగు, మలేరియా వంటి సీజన్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉంది.కనుక ఈ సమస్యలపై రేపు మున్సిపాలిటీలో జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణములో ఉన్న వార్డు కౌన్సిలర్లు అందరూ ఈ సమస్యలపై మాట్లాడాలని సిపిఐ పట్టణ సమితిగా కౌన్సిలర్లకు విజ్ఞప్తి చేస్తున్నాం




## బేతంచెర్లలో రాణి అహల్య భాయి శత జయంతి వేడుకలు.



**బేతంచెర్ల మే 30 ( పల్లె వెలుగు ).** బేతంచెర్ల బీజేపీ కార్యాలయం లో శుక్రవారం సాయంత్రం రాణి అహల్య భాయి 300 వ జయంతి వేడుకలు జరిగాయి. బేతంచెర్ల బీజేపీ మండల అధ్యక్షులు దాదిగాళ్ళ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి లెక్చరర్ హరి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నాగ మోహన్ రెడ్డి మాట్లాడుతూ 18 వ శతాబ్దంలో రాణి అహల్య భాయి 30 సంవత్సరాల పరిపాలన కాలంలో కాశీ, అయోధ్య, గయా, మధుర, అవంతి, కాంచి, హరిద్వార్, ద్వారక, భద్రీనాథ్, రామేశ్వరం తదితర క్షేత్రములలో హిందూ దేవాలయలను పునఃరుద్దరించడమే కాకుండా, నీటిబావులను, చెరువులను అభివ ృద్ధి చేసి హిందూధర్మము చేసిన ఏకైక వీరనారి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, న్యాయవాది నందిపల్లె నారాయణ, ధర్మప్రచారక్ బాలీశ్వర రెడ్డి, సముద్రాల మణికంఠ, సుధాకర్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు వీలుగా నిర్దేశించిన గడువులోపు అనుమతులు మంజూరు చేయాలి





## టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులు వేగవంతం కావాలి ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు**..పరిశ్రమల స్థాపనకు వీలుగా నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..శుక్రవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు..ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు... పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 09 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ ఈ ఈ ని ఆదేశించారు.. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ ఆరా తీశారు..ల్యాండ్ లెవెలింగ్, ముళ్ళ పొదల తొలగింపు పూర్తయిందని, సోమవారం మెటీరియల్ వస్తోందని ఏపీఎంఐపీ పిడి కలెక్టర్ కు వివరించారు. ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు దేవనకొండ మండలం ఈదుల దేవర బండ గ్రామంలో 10 ఎకరాలను కేటాయించడం జరిగిందని, ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఇందులో %మీవీజు% పార్కు ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఇందుకు సంబంధించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు.. బనవాసి టెక్స్టైల్ పార్కు లో త్వరితగతిన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు..అలాగే మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇండస్ట్రీస్ జీఎం ను ఆదేశించారు.. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కి నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు ఎంత వరకు వచ్చాయని ఏపీఐఐసీ జడ్ఎం ను అడిగి తెలుసుకున్నారు.. 70 శాతం పూర్తి అయ్యాయని జడ్ఎం కలెక్టర్ కు వివరించారు.. జూలై లోపు పైప్ లైన్ నిర్మాణపు పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు...దూపాడు – బేతంచెర్ల రైల్వే లైన్ ఏర్పాట్లు భూసేకరణ చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు.. రైల్వే లైన్, నీటి పైప్ లైన్, ఎయిర్ పోర్టు లు పరిశ్రమలకు కనెక్ట్ అయితే అభివ ృద్ధి వేగవంతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు..జైరాజ్ ఇస్పాత్, జియో మైసూర్, గ్రీన్ కో తదితర కంపెనీ ల ద్వారా స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జీఎం ను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి వారితో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..పీఎం విశ్వకర్మ పథ కానికి సంబంధించి 2135 దరఖాస్తులను ప్రభుత్వానికి పంపడం జరిగిందని, వీటి మంజూరు ప్రగతికి సంబంధించి చర్చించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఇండస్ట్రీస్ జీఎం ను ఆదేశించారు..కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నీటి సరఫరాకు సంబంధించి ఎస్టిమేట్స్ వేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..రూ.1.61 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 24 క్లెయిమ్ లకు రూ.1.61 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 17 క్లెయిమ్స్ కు రూ. 1,57,50,166/– , వడ్డీ రాయితీ కింద ఒక క్లెయిమ్ కు రూ. 13,813/–, విద్యుత్ ఖర్చు రీయింబర్స్మెంట్ క్రింద ఒక క్లెయిమ్ కు సంబంధించి రూ 36,663/–, సేల్స్ టాక్స్ రీయింబర్స్మెంట్ క్రింద 5 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.3,35,265/– లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ కేటగిరీ లకు 7, ఎస్సీ లకు 15, ఎస్ టి లకు 2 మొత్తంగా 24 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జీఎం అరుణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీ ఎంఐపీ పిడి ఉమా దేవి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఐలా ఛైర్మన్ రామక ృషా?రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివ ృద్ధి పథంలో నడుస్తున్నాయి.

### ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు...**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామీణ ప్రాంతాలన్నీ అభివ ృద్ధి పథంలో పయనిస్తున్నాయని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు మండలం రేమట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఊరవాకిలిని కే.డి.డి.సి బ్యాంక్ చైర్మన్ విష?వర్ధన్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు...అనంతరం ఎం.పి నాగరాజు గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యల పై ఆరా తీశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపి ప్రభుత్వం పంచాయితీ నిధులను దారి మళ్లించి గ్రామాల అభివ ృద్ధిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీ లకు ప్రత్యేక నిధులు విడుదల చేసి అభివ ృద్ధి చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ద వెంకన్న , గ్రామ టిడిపి నాయకులు ఊరవాకిలి వెంకటేశ్వర్లు , శేఖర్ , రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు ..



# ఘనంగా స్వర్ణోత్సవ మహాకుంభాభిషేకం





**నంద్యాల ప్రతినిధి. మే 30 . పల్లె వెలుగు ):**మహా కుంభాభిషేకం,మహా పూరా?హుతి మహా భక్త జనసందోహం మహనందంలో స్వామివారు మహా సంకల్పంతో నంద్యాల భగవత్ సేవ సమాజ్ పాలకవర్గం మహా చేయుతగా వాతావరణం జరిగాయి.స్వరో?త్సవ వేడుకలో మహాకుంభాభిషేకం ,శివాలయ ధ్వజస్తంభ పునః ప్రతిష్ట,? సిద్ధి బుద్ధి సమేత మహాగణపతి చలప్రతిష్ట,1236 కళాశాలతో సహస్ర ఘటాభిషేకం,? ఆలయ ప్రాంగణంలో ఉన్న అన్ని ప్రధాన ఆలయాలు, ఉప ఆలయాలు, పరివార దేవతలకు, 14 శిఖర కళాశాలకు పుష్పగిరి పీఠాధిపతి జగద్గురు విద్యాశంకర భారతి మహాస్వామి వారు స్వయంగా అభిషేకం నిర్వహించారు.ముఖ్య ఘట్టం – రాజగోపురం శిఖర కళాశాలకు మహాస్వామి వారు అభిషేకం చేసిన వెంటనే పై నుంచి ప్రోక్షించిన వెనువెంటనే వరుణ దేవుడు తుంపర్ల వర్షంతో అందరినీ అలరించారు,వెనువెంటనే భక్తులు అందరూ భావోద్వేగానికి లోనయ్యారు .ప్రోక్షించిన జలాలు అందరి మీద పడవు..

కానీ స్వామి ప్రోక్షన, వరుణ దేవుని తుంపర్లు వెనువెంటనే జరిగినందున "జై శ్రీరాం" వివాదాలతో ప్రాంగణం హెూరెత్తింది.? పాలకవర్గం వారు మహాస్వామి చేత దర్శనానికి వచ్చిన ప్రతి భక్తునికి ఆశీర్వాదం, ఫలం ఇప్పించారు.? వచ్చిన అందరికీ పాలకవర్గం వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు.





## ముస్లిం టిడిపి కార్యకర్త కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందజేత



**నంద్యాల ప్రతినిధి. మే 30 . (పల్లె వెలుగు ):**నంద్యాల టౌన్ 38వ వార్డు నందు నివాసం ఉంటున్న పేద ముస్లిం టిడిపి కార్యకర్త కూతురు వివాహానికి ఆర్థిక సహాయం నంద్యాల 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు అందజేసారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్,నంద్యాల జిల్లా ప్రాధన కార్యదర్శి ఫిరోజ్,రాష్ట్ర యువ నాయకుడు ఫయాజ్ ఆదేశాల మేరకు వార్డు నందు నివాసం ఉంటున్న టీడీపి సీనియర్ కార్యకర్త షేక్ హిమాం హుస్సేన్,షేక్ రహిమున్నిసా ఏకైక కుమార్తె వివాహినికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.అంతేకాక వార్డు నందు ఎవరి వివాహం జరిగిన వార్డు నందు ఎవరు మరణించిన వారికి ఆర్థిక సహాయం దాదాపుగా 3 సంవత్సరాలుగా చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,చిన్న రాముడు,మోజస్,హాజీ వలి,చెన్నయ్య తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్రే లక్ష్యం..

### యోగా రిజిష్ట్రేషన్లు వేగవంతం చేయాలి..



**ఏలూరుచీఫ్ బ్యూరో,మే,30: పల్లె వెలుగు** ఆరోగ్య, ఆనంద స్వరా?ంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం గౌ. ముఖ్యమంత్రి ఆంక్షలకు అనుగుణంగా మే 21న ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన యోగాంధ్ర కార్యక్రమం జిల్లాలో ముందుకెళుతుంది. జిల్లా వ్యాప్తంగా ఇందుకు సంబంధించిన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రణాళిక ప్రకారం జిల్లాలో దాదాపు 8 లక్షల మందికి యోగాను చేరువ చేసేందుకు క ృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 4.18 లక్షల మంది తమపేర్లు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఇప్పటికే యోగాభ్యాసకులకు శిక్షణ అందించేందుకు 6.226 మంది శిక్షకులు%ష్ట్ర% నమోదైయున్నారన్నారు. మండల స్థాయిలో గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో కనీసం 50 మందికి యోగాను చేరువచేసేందుకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టబడుతుంది. ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణ లక్ష్యంగా అంతర్జాతీయ యోగాదినోత్సవం జూన్ 21 వరకు జిల్లాలోని ప్రతి గ్రామ, పట్టణాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాస్థాయి వరకు యోగా సంబంధిత వివిధ స్థాయిల్లో వివిధ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. జిల్లాస్థాయిలో ఉత్తమంగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందన్నారు.

# శిరివెళ్ల పోలీస్ స్టేషన్ కు చేరిన ఆనకట్ట కుంట చేపల కథ..



**శిరివెళ్ల :– పల్లె వెలుగు)** మండల కేంద్రంలోని ఆనకట్ట కుంటలో శుక్రవారం వెలుగోడు ప్రాంతానికి చెందిన స్థానికేతరులు చేపలు పడుతూ పట్టణాలకు తరలిస్తుండగా శిరివెళ్ల గ్రామానికి చెందిన స్థానికులు కొందరు చేపలవేట రవాణా గురించి ప్రస్తుత సంవత్సరం ఏ సొసైటీ గాని,ఏ ప్రభుత్వ మత్స్యశాఖ గాని ఇతరులు వ్యక్తిగతంగా గాని ఆనకట్ట కుంటలో చేప పిల్లలు వదలలేదని, చేపల పెంపకం చేపల సంరక్షణ చేపట్టలేదని అలాంటప్పుడు తమ గ్రామానికి చెందిన మత్స్య సంపదను ఎలా తీసుకువెళుతారని స్థానికులు నిలదీయడంతో శిరివెళ్ల పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువురిని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. వెలుగోడు ప్రాంతానికి చెందిన మత్స్యకారులు శిరివెళ్ల ఆనకట్టకుంటలో చేపలు పట్టుకొని ఐస్ బాక్స్ లో వేసుకొని వాహనంలో లోడ్ చేసుకోగా జనసేన పార్టీ నాయకులు మరియు స్థానికులు ఆనకట్టకు ప్రక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు నాలుగు ట్రాక్టర్ల మట్టి ఖర్చు భరించాలని స్థానికులు కోరారు. పాఠశాల పరిసరాలు తగ్గులో ఉండడం వల్ల మురుగునీరు వర్షం నీరు నిలిచి దుర్గంధ భరితం మధ్య చిన్నారులు విద్యాభ్యాసం చేస్తున్నారని తెలియజేశారు. స్థానికేతర మత్స్యకారులు అందుకు ససేమీరా ఒప్పుకోకపోవడంతో ఇరువురిని పోలీస్ స్టేషన్ కు పిలిపించాల్సి వచ్చిందన్నారు. పాఠశాలలోని చిన్నారులు ఆనకట్ట చెరువులోకి రాకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని మరికొందరు స్తానికులు కోరుతున్నట్లు సమాచారం. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే చిన్నారుల భవిష్యత్తు భద్రత గురించి జనసేన పార్టీ నాయకులు శిరివెళ్ల పోలీసుల ఎదుట అభిప్రా యాన్ని వ్యక్తం చేయగా పాఠశాల ఆవరణంలోకి మట్టి తరలిస్తామని మత్స్యకార వ్యాపారులు హామీ ఇచ్చినట్లు తెలిసింది. గ్రామపం చాయతీకి డబ్బులు చెల్లించినట్లు చేపల వ్యాపారులు తెలియజేయగా బహిరంగ వేలం పాట నిర్వహించకుండా ఒకరితోనే అతి తక్కువ డబ్బులతో ఎలా అనుమతి ఇచ్చారని సుమారు రెండు లక్షల రూపాయల విలువ చేసే చేపలను స్థానికేతరులు పట్టణా లకు రవాణా చేస్తున్నారని అలాం టిది గ్రామపంచాయతీకి భారీగా గండి పడినట్లు అయిందని పలువు రు అభిప్రాయపడ్డారు. జనసేన పార్టీ నాయకులు పటాన్ షరీఫ్ ఖాన్ పండితుల ఖాదర్ పటాన్ ఇబ్రహీం పెసరాయి చాంద్ భాషా పటాన్ మాలి భాష ఖాన్ తదితరులతో పాటు స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్



**చాగలమర్రి. మే 30 .పల్లె వెలుగు ):**చాగలమర్రి మండలం తోడేండ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పాముల వెంకటరమణ యాదవ్ కుమారుడి వివాహ%శీ% చాగలమర్రిలోని డాక్టర్ సురేష్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న నేపథ్యంలో ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# క్షయ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు..

**క్షయ రహిత సమాజమే లక్ష్యం..**
**ని-క్షయ్ సంపర్క్ హెల్ప్ లైన్: 1800-11-6666(టోల్ ఫ్రీ)..**
**క్షయ వ్యాధి నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

**ఏలూరు చీఫ్ బ్యూరో , మే, 30 : పల్లె వెలుగు** క్షయ రహిత సమాజం అందరి లక్ష్యం కావాలని, ఇందుకు ప్రతిఒక్కరూ క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఇంటెన్సిఫైడ్ టి.బి. ముక్త్ భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలన అవగాహన పోస్టర్లను, కరపత్రాలను కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయన్నారు. క్షయ పోషణ అభియాన్ కింద క్షయ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. లక్షణాలు ఉన్నవారు సమీప ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించుకొని మందులు వాడాలని సూచించారు. ప్రధాన మంత్రి టి.బి. ముక్త్ భారత అభియాన్ ప్రోగ్రాం కింద ఎవరైనా సరే క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని నిక్షయ్ మిత్రగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇందుకోసం ని-క్షయ్ సంపర్క్ హెల్ప్ లైన్ 1800-11-6666 టోల్ ఫ్రీని సంప్రదించవచ్చన్నారు. టి.బి. ని చికిత్స ద్వారానే కాకుండా నివారణ ద్వారా కూడా ఓడించాలన్నారు. నివారణతో సాధ్యమైనపుడు టి.బి. వ్యాధిని ఎందుకు విస్మరించాలన్నారు. ఈ వ్యాధిపై ఉన్న అపోహలు తొలగించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే పూర్తిగా నయం చేయదగిన వ్యాధి అని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం అభివ ృద్ధి చెందిన ప్రస్తుత పరిస్థితిలో ఈ వ్యాధి నిర్ధారణ మరింత సులువుగా మారిందన్నారు. దీనిని వినియోగించుకొని ప్రతికేసును గుర్తించడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించగలమన్నారు. దగ్గుమాత్రమే టి.బి. వ్యాధి లక్షణం కాదని, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు తెమడతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడటం, జ్వరం, ఛాతిలో నొప్పి, అలసట, నిరసం, ఏదైనా శరీరభాగంలో గుల్లలు, వాపు రావడం వంటి లక్షణాల కనిపించినట్లయితే సమీప ఆరోగ్యకార్యకర్తను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. ఆర్. మాలిని, డిఐఓ డా. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్టమహొత్సవం



**కొత్తపల్లి- పల్లె వెలుగు :** మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామి వార్ల విగ్రహా ప్రతిష' మహొత్సవం మూడవరోజు శుక్రవారం ఎంతో వైభవంగా వేదపండితుల మంత్రోశ్చరణల నడుమ నిర్వహించారు. ఉదయం ప్రాతఃకాల పూజ, యంత్రాభిషేకములు, గర్త పూజ, విగ్రహ అభిషేకములు, ప్రతిష్ట హొమం. మూలయంత్ర హొమాలు, పునర్వస్తు నక్షత్ర యుక్త మిథున లగ్న శుభపుష్కరాంశం యందు యంత్ర, స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట వేదమంత్రోశ్చరణలతో శాస్త్రోక్తంగా మంగళవాద్యల మధ్య గ్రామ సర్వజన వేదమూర్తుల ఆధ్వర్యంలో వైభంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రాణ ప్రతిష్ట, అలంకార మూర్తి ప్రతిష్ట, కక్షాగ్ని జ్వాల పూజ, నేత్రోన్నిలనం. బలిదానం, పూర?హుతి, కాలాశోద్వాసన, మార్జన, వేద నిర్వచనం వంటి విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ద్వజస్థంబాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ద్వజస్థంబ ప్రతిష' కార్యక్రమం చేశారు. తదనంతరం భక్తులకు, గ్రామస్థులకు స్వామి వార్ల ఆశీర్వాదాలతో తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.

# చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపము భూమి పూజా





**బనగానపల్లె . మే 30 . పల్లె వెలుగు ):** చౌడేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణం నందు భక్తులచే విరాళములు సేకరించి,భక్తుల సహాయ సహకారములతో నూతనం గా సాక్షిమాత శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపము నిర్మించుటకు గాను జనార్ధన్ రెడ్డి రోడ్లు మరియు భవనాలు శాఖ మంత్రి వర్యులు. ఆలయ అభివ ృద్ధి కమిటీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన,భూమి పూజ కార్యక్రమం వైభవనం గా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగం గా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారిణి కామేశ్వరమ్మ ,ఆలయ అభివ ృద్ధి కమిటీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి ఆలయ అర్చక వేదపండితులు ఘనం గా పూర? కుంభం తో స్వాగతం పలికి అమ్మవారికి విశేష పూజ చేసి అనంతరం ఆశీర్వచనం ప్రసాదం అందచెయ్యడం జరిగింది.అనంతరం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఆలయం ఆవరణలో కళ్యాణ మండపం నిర్మించడం చాలా ఆనందదాయకం అని భక్తులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.





# గిరిజన కుటుంభానికి ఆర్థికసహాయం అందజేత



**కొత్తపల్లి పల్లె వెలుగు :** మండలంలోని భ్రమరాంభ చెంచుగూడెంకు చెందిన ఐలేని పుల్లమ్మ(48) గురువారం రాత్రి మ ృతి చెందింది. విషయం తెలుసుకున్న చెంచు సమాఖ్య మహిళామండలి సీసీ యూసుఫ్ శుక్రవారం గూడెంలోని ఆమె కుటుంబానికి దహనసంస్కరాల నిమిత్తం ఆర్థిక సహాయంగా రూ.5000 అందించారు. ఆయన మాట్లాడుతూ ఐలేని పుల్లమ్మ, భర్త లింగన్న ఇద్దరు కలసి ఆత్మకూరు మండలం అమలాపురం గ్రామసమీపంలోని ఓ మామిడి తోటకు కాపుగా ఉన్నారు. అయితే పుల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ అక్కడే మ ృతిచెందిందన్నారు. ఈ విషయం ఐటీడీఏ పీఓ వెంకటశివప్రసాద్ ద ృష్టికి తీసువెల్లగా దహన సంస్కరాలకు ఆర్థిక సహయం చేయమన్నారన్నారు. ఆయన అదేశాలతో గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామన్నారు.

# యోగాతో అనారోగ్యాలు దూరం

## -తాసిల్దార్ ఉమారాణి



**కొత్తపల్లి- పల్లె వెలుగు :** యోగా చేయడం ద్వారా మనలోని అనారోగ్యాలు దూరం అవుతాయని, మనిషి ఆరోగ్యవంతంగా జీవిస్తారని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయూష్ డాక్టర్ జమానుల ఆద్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఒక గంటపాటు యోగా చేయడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం లబిస్తుందన్నారు. యోగా చేయడం ద్వారా ఎటువంటి అనారోగ్యమైన మనదరికి చేరకుండా ఉంటుందన్నారు. పిల్లలు, యువకులు, పెద్దలు తప్పకుండా ప్రతి రోజు యోగాను దినచర్యగా అలవర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరి, ఏపీఓ విమలమ్మ, డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న. రెవెన్యూ సిబ్బంది. మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# ఈనెల 31వ తేదీనే జూన్ నెల ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ..

**2,58,804 మంది ఫించన్ దారులకు రూ. 113.00 కోట్లు విడుదల..**
**స్పౌస్ పెన్షన్ ల కింద మంజూరైన 2,967 పెన్షన్ల ను జూన్ 12వ తేదీ పంపిణీ.. కలెక్టర్ కె వేట్రి సెల్వి**

**ఏలూరుచీఫ్ బ్యూరో,మే,30:పల్లె వెలుగు** ఎన్టీఆర్ భరోసా కింద ప్రభుత్వం అందించే జూన్ నెల పింఛన్ లను ఈనెల 31నే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుందన్నారు. జూన్ నెలా పింఛన్ల పంపిణీ మే, 31 వ తేదీ ఉదయం 7.00 గంటలకల్లా ప్రారంభించాలన్నారు. మే 31 వ తేదీన ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి జూన్ 2వతేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పింఛన్లు ముందస్తు పంపిణీ విషయాన్ని లబ్దిదారులకు వ్యక్తిగతంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లో జూన్ నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కు సంబంధించి 2,58,804 మంది ఫించన్ దారులకు రూ. 113.00కోట్ల రూపాయిలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వీలైనంతవరకు ఈనెల మే 31వ తేదీనే నూరుశాతం పంపిణీ పూర్తిచేసేలా అధికారులు అందరూ చర్యలు తీసుకోవాలన్నారు. ఫించన్ పంపిణీకి నిర్దేశించిన 5253 మంది సిబ్బంది తప్పకుండా మే 31వతేదీ ఉదయం 7 గంటల కు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీ లో ఎక్కడైనా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. అలాగే ఫించన్ దారులకు ఫించన్ తప్పకుండా ఇంటి వద్దనే ఇవ్వాలన్నారు. ఎట్టి పరిస్తితుల్లో 300 మీటర్స్ లోపు పంపిణీ చేయాలని, ఎ కారణం చేతనైన చెయ్యవలిసి వస్తే కారణం యాప్ నందు నమోదు చేయాలన్నారు. ఫించన్ పంపిణీ సమయం లో ఎటువంటి అవినీతి జరిగినా క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఫించన్ దారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి ఫించన్ పంపిణీ దారులకు ముందుగా నమస్కారం చేసి గౌరవం ఇవ్వాలని జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివ ృద్ధి అధికారులకు, మునిసిపల్ కమిషనర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జూన్ నెల ఫించన్ పంపిణీ సమయం లో ప్రభుత్వ సందేశం తప్పని సరిగా వినిపించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో స్పౌస్ పెన్షన్ ల కింద మంజూరైన 2,967 పెన్షన్ల ను జూన్ 12 వ తేది న ప్రత్యేక కార్యక్రమం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జూన్ నెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.విజయరాజు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ, భీమేశ్వరరావు , జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి. నీలాద్రి ,జిల్లా పంచాయతి అధికారి కె. అనురాధ లను కలెక్టర్ ఆదేశించారు. .



# మురుగు కాలువల్లో చెత్త లేకుండా తొలగించండి.

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 30 పల్లె వెలుగు** మురుగు కాలువల్లో ఎక్కడా చేతలేకుండా తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలో ఎన్.జీ.ఓ కాలనీ, కపిలతీర్థం రోడ్డు, ప్రకాశం పార్క్ రోడ్డు, కె.టి.రోడ్డు తదితర ప్రాంతాల్లో అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త కుప్పలు ఉండడంతో సిబ్బందిని మందలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉదయాన్నే ప్రధాన రహదారుల్లో ముందుగా చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు. త్వరలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కాబట్టి మురుగునీటి కాలువల్లో ఎక్కడా చెత్త లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇండ్లలోని చెత్తను తమ కాలువల్లో వేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే సిబ్బందికి అందజేయాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట తుడా ఈ.ఈ. రవీంద్ర రెడ్డి, నగరపాలక సంస్థ డి.ఈ. వెంకట ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య , తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ఎటువంటి ఇసుక కొరత లేకుండా చూడాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం:చీఫ్ బ్యూరో మే 30,పల్లె వెలుగు** వర్షాకాలంలో జిల్లా ప్రజలకు ఎటువంటి ఇసుక కొరత లేకుండా స్టాక్ పాయింట్లకు తరలించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా ఇసుక కమిటీ సమావేశంను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రీచ్ లు అందుబాటులో లేనందున వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి కొరత లేకుండా ఇసుకను సరఫరా చేసేందుకు ప్రభుత్వం తూర్పుగోదావరి జిల్లా పెండ్యాల లో ఓపెన్ ఇసుక రీచ్ ను జిల్లాకు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. పెండ్యాల రీచ్ నుండి జిల్లాలోని భీమవరం, ఆచంట, నరసాపురం, పాలకొల్లు, తణుకు, ఉండి తాడేపల్లిగూడెంల లోని స్టాక్ పాయింట్లకు ఇసుక రవాణా చేయుటకు వాహనములకు కిలో మీటకు ఒక టన్నుకు రవాణా చార్జీ నిర?యం పై సంబంధిత అధికారులతో చర్చించారు. ఇసుక రవాణా కు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధను చూపాలన్నారు. పెనుగొండ మండల సిద్ధాంతం వద్ద కొత్త ఎం డి ఎల్ స్టాక్ పాయింట్ ఏర్పాటుపై సాధ్య సాద్యాల పరిశీలించాలని పెనుగొండ తాహసిల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి బి.రవికాంత్, ఆర్డీవో డి.ఉమా మహేశ్వరరావు, గ్రామ, వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, పెనుగొండ తహసిల్దార్ జి.అనిత కుమారి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# “ నేను సైబర్ స్మార్ట్ కార్యక్రమం”





**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .జిల్లా ఎస్పీ ఆదేశాలతో ముమ్మరంగా సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు.**

కర్నూలు పల్లె వెలుగు . జిల్లా ఎస్పీ నూతనంగా శ్రీకారం చుట్టిన “ నేను సైబర్ స్మార్ట్ “ కార్యక్రమం పై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకూడదని లఘు చిత్రాలతో పట్టణాలు, గ్రామాలలోని ప్రధాన కూడలిలో ప్రజలకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్, కెవైసి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్ మెంట్స్ ఫ్రాడ్స్ , బ్యాంకు ఖాతాల ఓటిపిలు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని , తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు.

ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన ఒక గంట లోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ %ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు.

స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 38 పోలీసు స్టేషన్ పరిధులలో మొత్తం “ నేను సైబర్ స్మార్ట్ “అవగాహన కార్యక్రమాలు 1680 నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలలో 1,28,068 మంది ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కల్పించారు.

# శెట్టిపల్లి భూముల సమస్య త్వరలోనే పరిష్కరిస్తాం.

**భూములు పరిశీలించిన తుడా చైర్మన్, ఉపాధ్యక్షులు.**



తిరుపతి చీఫ్ బ్యూరో మే 30 పల్లె వెలుగు శెట్టిపల్లి.భూముల సమస్యలను త్వరలోనే పరిస్కస్తామని తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శెట్టిపల్లి భూములను చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తుడా, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కృతంగా ఉన్న శెట్టిపల్లి భూముల పరిష్కారానికి అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. గత 10 సంవత్సరాలుగా రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రైతులకు , సైట్లు కొనుగోలు చేసిన వారికి ఎక్కడ ఇవ్వాలనే విషయాలపై చర్చిస్తున్నామని అన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే సర్దుకుని ముందుకు వెళ్లేందుకు సహకరించాలని అన్నారు. వేల కుటుంబాలు ఆధారపడి ఉన్న శెట్టిపల్లి భూములను అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వం తరపున ఈ భూములను అభివృద్ధి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో త్వరగా రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించి, మహా నగరంగా తీర్చిదిద్దనున్నామని అన్నారు. తుడా తరపున ఇంత త్వరగా అభివృద్ధి చేశారా అనేలా చేస్తామని అన్నారు. ఈ పరిశీలనలో తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృషా?రెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవికుమారి, తహసీల్దార్ భాగ్యలక్ష్మి , ఉద్యానవన శాఖాధికారి మాలతి, సర్వేయర్లు దేవానంద్, కోటేశ్వర రావు, పలువురు అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

కర్నూలు పల్లె వెలుగు....రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ నెల 21 నుండి నెల రోజుల పాటు నిర్వహించే యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి యోగాంధ్ర - 2025, పీఎం సూర్య ఘర్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా సిఎస్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య ఆనంద స్వరా?ంధ్ర సాకారానికై ఈ నెల 21న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి సూర్తితో ముందుకు తీసుకు వెళ్లేందుకు అధికారులు, ఉద్యోగులు అంతా సమిష్టిగా ముందుకు అడుగులు వేయాలన్నారు. విశాఖపట్నం వేదికగా జూన్ 21 న జరుగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియపర్చే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రజలు అందరూ యోగా అనేది ఒక జీవిత విధానంగా అనుసరించేలా ఈ శిక్షణా కార్యక్రమాలు జరిగే విధంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు.ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క థీమ్ తో 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి జిల్లా కలెక్టర్ అందరికి కమ్యూనికేట్ చేయడం జరిగిందని, ఆ కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుపరచాలని ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలు వేగవంతం చేయాలని సిఎస్ ఆదేశించారు.. వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లను ఆదేశించారు..వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు..




# దళిత,మైనారిటీ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర ,రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జీవీ ఉజ్వల్**



బనగానపల్లె మే 30 పల్లె వెలుగు దళిత మైనార్టీ ఉద్యోగుల పై జరుగుతున్న వేధింపుల పై రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులు రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ కు ఉద్యోగులపై జరుగుతున్న వేధింపులపై వినతి పత్రం అందజేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నాలుగు జిల్లాల పరిధిలో( అనంతపూర్, కర్నూల్, కడప, చిత్తూర్) పనిచేస్తున్న సచివాలయం ఉద్యోగుల సమస్యల మీద మాట్లాడడం . సర్వేలు పేరుతో తీవ్ర వేధింపుల వల్ల ఉద్యోగులు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నరు. ఉద్యోగులు సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు ప్రభుత్వం కల్పించిన రెస్ట్ అవర్స్ లో కూడా హౌస్ సర్వేలు, ప్లాస్టిక్ రైడింగ్ లు, ఆఫీస్ మీటింగ్ లు, టెలికానారేన్స్ లు, వీడియో కానారేన్స్ లు, పేరుతో రోజుకు 12 గంటలు బలవంతంగా ,బెదిరించి పని చేయించడం వల్ల గత 4 నెలలుగా తీవ్ర అనారోగ్య సమస్యలకు అవుతున్నారు, మహిళ ఉద్యోగులు నరకయాతన పడుతున్నారు. చాలామందికి %జుూ%శాలరీలు, స్టడీ లీవులు, ఇంక్రిమెంట్లు,%చీూజ% లు 5 నెలలుగా పెండింగ్లో ఉన్న పట్టించుకోవడం లేదు . సచివాలయం ఉద్యోగులకు ప్లాస్టిక్ రైడింగ్ పేరుతో రోజుకి 20,000 వసూలు చేయాలని టార్గెట్ రీచ్ కాలేనీ వాళ్ళకి శోకస్ నోటీసులు, సస్పెండ్లు , పేరుతో బెదిరించడం సమంజసం కాదు.అనంతపురం,కర్నూలు, నంద్యాల జిల్లా సచివాలయం ఉద్యోగులను కడప జిల్లాలో ప్రాపర్టీ టాక్స్ సర్వేలు ,రికవరీ కోసం వేయడం భావ్యం కాదు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రామాంజనేయులు, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేష్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్,

# “బాల్య వివాహ నిరోధక చట్టం పై అవగాహన సదస్సు”

కర్నూలు పల్లె వెలుగు. గౌరవ స్టేట్ లీగల్ సర్వీసెస్, అమరావతి వారి ఆదేశాల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు “బాల్య వివాహ నిరోధక చట్టం “ పై పురోహితులకు, పాస్టర్స్ కు, గవర్నమెంట్ కాజి లకు, టెంపుల్స్ ఏ. ఓ. లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు లో జడ్జి మాట్లాడుతు ఎవరైనా గాని బాల్య వివాహాలు చేయమని మీ దగ్గరికి వస్తే మీరు సంబధిత శాఖ లకు గాని 15100 టోల్ ఫ్రీ నంబర్ కు గాని తెలియ జె స్తే వెంటనే ఆ వివాహాన్ని అపి వేస్తామని తెలిపారు. అలాగే కొత్త చట్టాల ప్రకారం బాల్య వివాహాలు చేసిన వారికి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష కలదని తెలిపారు. ఐసీడీస్ ఆఫీసర్ శారద మాట్టాడుతూ ప్రతి గ్రామములో గ్రామ కమిటీ లు కలవని వారికి బాల్య వివాహ లపై సమాచారం యిస్తే వెంటనే వారు ఆ వివాహన్ని అపి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేస్తారని తెలిపారు. కర్నూలు సీడీపీఓ అనురాధ మాట్టాడుతూ అంగన్వాడీ వర్కర్స్ ఎవరికైనా బాల్య వివాహ లపై సమాచారం తెలిస్తే వెంటనే మహిళ పోలీసు లకు మరియు ఐసీడీస్ ఆఫీసర్ లకు గాని సమాచారం ఇవ్వాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఉమాదేవి మాట్లడుతూ చిన్న పిల్లలకు వివాహాలు చేయడం వలన వచ్చే అనారోగ్య సమస్య లను గురించి వివరించారు. మహిళా పోలీస్ యస్. ఐ. కిరణ్ మాట్టాడుతూ బాల్య వివాహలు చేసిన వారికి మరియు చేయించిన వారికి కఠిన శిక్షలు కలవని తెలిపారు. ఆనంతరం బాల్య వివాహ నిరోధక చట్టం పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సదస్సు లో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ మరియు టెంపుల్ ఈవోస్,కర్నూలు నగర బ్రాహ్మణ సంఘము అధ్యక్షులు సండే చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు కంచు గంటల శ్యాంసుందర్, గవర్నమెంట్ ఖాజీ మౌలానా సయ్యద్ అక్బర్ పాహషా రషది,పాస్టర్ కృపాదానం రాజు, అంగన్వాడి కార్యకర్తలుపాల్గొన్నారు.




# కళాత్మక సౌందర్యం.. యోగానందం



**- కళాకారులకు సమాజంలో మార్పు తెచ్చే శక్తి ఉంది**

**- అన్ని వర్గాలకు యోగాను చేరువచేసేందుకు కళాకారులు కృషిచేయాలి**

**- బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో విజయవంతంగా ఆర్టిస్ట్ థీమ్ యోగా**

**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 30 పల్లె వెలుగు కళాకారులు సాంస్కృతిక వాస్తు శిల్పులు.. కళాకారులకు సమాజంలో మార్పు తెచ్చే శక్తి ఉందని, వారి కళా ప్రదర్శనలు సమాజాన్ని మెరుగైన మార్గంలో అడుగులు వేయిస్తాయని, సంపూర? ఆరోగ్యానికి సోపానమైన యోగాను ప్రతిఒక్కరికీ చేరువచేసేందుకు కళాకారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆయుష్‌శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన ఆర్టిస్ట్ థీమ్ యోగా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని నాట్యాచార్యులు, కళాకారులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేయాలనే ఉద్దేశంతో థీమ్ యోగా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా శుక్రవారం కళాకారులతో నిర్వహించిన యోగా అభ్యసన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 నాటికి సర్వ రోగ నివారిణి అయిన యోగాను రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మందికి జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి చేరువచేసేందుకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**45 నిమిషాల సరళ యోగా సర్వరోగ నివారిణి:** కేంద్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ నిపుణుల సహాయంతో రూపొందించిన 45 నిమిషాల సరళ యోగా కామన్ యోగా ప్రోటోకాల్ ద్వారా సమాజంలోని ప్రతిఒక్కరికీ యోగాను చేరువచేసేందుకు ప్రణాళిక ప్రకారం కృషిచేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డుకు యోగా స్ట్రీట్‌గా నామకరణం చేసి ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. థీమ్ యోగాలో భాగంగా ఈ నెల 31వ తేదీన అన్నదాతలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాల ప్రిన్సిపల్ నరసమ్మ, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు, ప్రముఖ నాట్యాచార్యులు కళారత్న భాగవతుల వెంకట రామశర్మ, కళాక్షేత్ర నృత్య అకాడమీ హవీష చౌదరి, భక్తనారద గానసభ అధ్యక్షులు కళారత్న డా. ఆకురాతి కోదండరామయ్య, వివిధ కళా సంస్థల ప్రతినిధులు మల్లాది స్వాతి, రఘువేదం కిషోర్, అంబేద్కర్ సాంస్కృతిక సేవా సంఘం ప్రతినిధి జోషి, రుగ్వేదం సిస్టర్స్ గాయకులు పద్మశ్రీ, కృష?శ్రీ, లిటరరీ కల్చరల్ సర్వీస్ ప్రతినిధి బి.ఆంజనేయరాజు,



డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, పలువురు కళాకారులు, నాట్యాచార్యులు, గాయకులు పాల్గొన్నారు.



# మే 31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**- జిల్లాలో 2,27,786 పెన్షన్లకు రూ. 98.11 కోట్లు విడుదల**
**- పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పంపిణీ చేపట్టండి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 30 పల్లె వెలుగు జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఈ నెల 31వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టడం జరుగుతుందని.. పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మే 31న చేపట్టే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,27,786 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్డీఏ పీడీ, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల సేవలో.. స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు సూచనలు చేశారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పెన్షన్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

టెలికాన్ఫరెన్స్‌లో డీఆర్డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష?, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 1 నుండి రేషన్ దుకాణం ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ




**జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం: చీఫ్ బ్యూరో మే 30, పల్లె వెలుగు జూన్ ఒకటో తేదీ నుండి జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు శుక్రవారం కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి టి.రాహుల్ కుమార్ రెడ్డి జూన్ 1 నుండి రేషన్ దుకాణం ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పై పౌరసరఫరాల అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు సిఎస్ డిటిలతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యం మేరకు జూన్ ఒకటో తేదీ నుండి అన్ని రేషన్ దుకాణాలు ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లాలోని 1,052 రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీకి తీసుకోవలసిన చర్యలు పై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలను జారీ చేశారు. కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయుటకు ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలని అన్నారు. ప్రతిరోజు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుంచి రా.8.00 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలన్నారు. జూన్ 1వ తేదీన ప్రజాప్రతినిధులతో రేషన్ షాపులు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ ప్రారంభించాలని సూచించారు. దివ్యాంగులు, దీరకాలిక అస్వస్థత, 65 సంవత్సరాల పైబడి ఉన్న వృద్ధులకు రేషన్ సరుకులను వారి ఇంటి వద్దనే సంబంధిత డీలర్ ద్వారా ప్రతి నెల 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు అందేలా పర్యవేక్షించాలన్నారు. 65 ఏళ్లు పైబడి ఉన్న వృద్ధుల లిస్టును రేషన్ షాపుల వారీగా సంబంధిత తహసిల్దారులు ఈపిడిఎస్ లాగిన్ నందు ఉన్న వాటిని అందరూ రేషన్ డీలర్లకు పంపాలని ఆదేశించారు. రేషన్ దుకాణాల యొక్క పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్డుదారులకు ఖచ్చితమైన తూకంతో సరుకులు పంపిణీ చేసి రసీదు ఇవ్వాలని అన్నారు. రేషన్ దుకాణం సంబంధించిన ఆథరైజేషన్ తెలియజేయు వివరాలను ప్రింటెడ్ డిస్ప్లే బోర్డుని తప్పనిసరిగా ఉంచాలన్నారు. నిత్యవసర సరుకులకు సంబంధించిన స్టాకు మరియు ధరల పట్టికను తప్పనిసరిగా ఉంచాలన్నారు. ఈపోస్ డివైజ్, వేయింగ్ మిషన్, ఐరిస్ డివైజ్ పనితీరు సక్రమంగా ఉండాలని తేడాలుంటే టెక్నీషియన్ తో రిపేరు చేయించుకోవాలని సూచించారు. నిత్యవసర సరుకులు పంపిణీ విషయంలో డీలర్లు అత్యంత పారదర్శంగా జవాబుదారితనంతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ విధానంపై నేరుగా రేషన్ కార్డుదారుల యొక్క అభిప్రాయాలు తీసుకోవటం జరుగుతుందని, కావున కార్డుదారులను సంతృప్తిపరిచే విధంగా సేవలు అందించాలని సంబంధిత అధికారులను డీలర్లను ఆదేశించారు. డీలర్లు కానీ, కార్డుదారులు కానీ వారి స్వలాభం కొరకు బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకులు అమ్మరాదన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరిగిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. .

# జిల్లాకు పది లక్షల రిజిస్ట్రేషన్స్ లక్ష్యం కాగా ఐదు లక్షల పైగా పూర్తి అయ్యాయి

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం చీఫ్ బ్యూరో : మే 30, పల్లె వెలుగు యోగ రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు శుక్రవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి యోగా రిజిస్ట్రేషన్స్, మాస్టర్ ట్రైనర్స్, ట్రైనర్స్ మ్యాపింగ్, యోగా పోటీలు, తదితర అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తాహసీల్దార్లు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ జూన్ 21వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవం సందరరేగా యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున ప్రజలను సన్నద్ధం చేయాలన్నారు. జిల్లాకు10 లక్షల రిజిస్ట్రేషన్స్ లక్ష్యంకాగా నేటి వరకు 5,12,403 రిజిస్ట్రేషన్స్ మాత్రమే పూర్తిచేయడం జరిగిందన్నారు. కొన్ని మండలాలు రిజిస్ట్రేషన్ లో బాగా వెనుకబడి ఉన్నాయని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో రిజిస్ట్రేషన్స్ వేగవంతం చేసి టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. యోగ సాధన ద్వారా కలిగే ఉపయోగాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. జిల్లాలో అన్ని సచివాలయం పరిధిలో యోగా పోటీలను నిర్వహించాలన్నారు. ప్రతి సచివాలయంలో జరిగే యోగా కార్యక్రమాలు నాణ్యతతో ఉండాలన్నారు. ఫోటోలు లాగిన్ లో అప్డేట్ చేసి, సోషల్ మీడియాలో పెట్టాలని సూచించారు. యోగ కార్యక్రమంలో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్రంలో మొదటి వరసలో ఉండే విధంగా అధికారులందరు సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్నారు. గూగుల్ మీట్ లో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏవి అప్పారావు, జిల్లా ఆయుష్ అధికారి హరి శ్రీనివాసరావు, యోగ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు



# గూడూరులో సి ఐ టి యు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండావిష్కరణ,,




గూడూరు పల్లెవెలుగు మే 30 ఐక్యత పోరాటం ద్వారా కార్మిక కర్షక రాజ్యస్థాపనే సిఐటియు లక్ష్యమని సిఐటియు డివిజన్ కార్యదర్శి జే, మోహన్ అన్నారు,, సిఐటియు 55వ ఆవిరావే దినోత్సవం సందరరేగా గూడూరులో సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల నాయకులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను సిఐటియు డివిజన్ కార్యదర్శి జే, మోహన్ ఆవిష్కరించారు,, ఈ సందరరేగా జే,మోహన్ మాట్లాడుతూ... భారత దేశంలో అనతి కాలములోనే సిఐటియు కార్మికులు,ఉద్యోగులు కర్షకులు సమస్యలపై రాజులేని ఉద్యమాలు నడిపిన సంఘం సిఐటియు నే అని కొనియాడారు, 1970 సంవత్సరంలో మహారాష్ట్ర లో కార్మికులు ఉద్యమాల సందరరేగా సిఐటియు ఏర్పడిందని నేటికీ 55 సంవత్సరములు తో ముందుకు పోతుందని తెలిపారు, 1991 కేంద్ర ప్రభుత్వం ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ అమలు చేయడం వల్ల ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులు హక్కులు కాలురాశే విధంగా కేంద్ర ప్రభుత్వం తేచ్చిన సంస్కరణలకు వ్యతిరేకంగా సిఐటియు దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో కార్మికుల సమస్యలు తీసుకొని రాజీలేని ఉద్యమాలు నడపడం వల్ల అనేక ఫలితాలు, కార్మికులకు ఉద్యోగులకు సిఐటియు అందించిందని తెలిపారు, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2014 నుండి నేటి వరకు ఎన్డీఏ బిజెపి ప్రభుత్వాలు కార్మికులు ఉద్యోగులు పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్ లను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంది,, నియంత్రితత్వ ధోరణితో నరేంద్ర మోడీ గారు కార్మికుల హక్కులను నాశనం చేస్తున్నారని విమర్శించారు 44 కార్మిక చట్టాలను రద్దు పరచి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను తెచ్చిందని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని, ఆయన పిలుపునిచ్చారు, కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తక్షణమే 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రాచుటీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు స్కీం వర్కర్లను కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని రిటైర్మెంట్ అయిన తర్వాత వీరికి 9000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు శ్రామిక మహిళలకు మెడికల్ సెలవులు సాధారణ సెలవులు ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని, కేంద్ర కార్మిక సంఘాలతో ప్రాంతీయ కార్మిక సంఘాలతో మమేకమై కార్మికులు పక్షాన సిఐటియు ముందుండి అక్రమ అరెస్టుకు గాని నిర్బంధాలుగాని బెదరకుండా సిఐటి యు సమరశీల ఉద్యమాలు చేస్తుందని ఆయన తెలిపారు కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం నాయకులు మద్దిలేటి, మధు, సుంకన్న, గోపి, అంజి, శేఖర్, ఆటో కార్మికులు శేఖర్, భగవాన్ దాస్, మరియు హమాలీ ఆటో కార్మికులు పాల్గొన్నారు,,

## అత్యధికంగా విదేశీ విద్యార్థులున్న అమెరికా వర్సిటీ ఇదే!

ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హార్వర్డ్ వర్సిటీ విషయంలో చేసిన వ్యాఖ్యలతో అగ్రరాజ్యంలో విద్యను అభ్యసిస్తున్న విదేశీ విద్యార్తుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో, అమెరికాలోని ప్రఖ్యాత వర్సిటీల్లో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థుల శాతంపై సమాచారం విడుదలైంది. అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాలు విదేశీ విద్యార్థులపై గణనీయంగా ఆధారపడుతున్నాయని తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

ఉన్నత విద్య కోసం వివిధ దేశాల నుంచి అమెరికాకు వచ్చే విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతుండగా, కొన్ని యూనివర్సిటీలలో వారిదే పైచేయిగా కనబడుతోంది. నేషనల్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ స్టాటిస్టిక్స్ (ఎన్‌సీఈఎస్) మరియు కార్నెగీ క్లాసిఫికేషన్ విడుదల చేసిన సమాచారం ప్రకారం, ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఇల్లినాయిస్ టెక్) అత్యధికంగా 51 శాతం అంతర్జాతీయ విద్యార్థులతో అగ్రస్థానంలో నిలిచింది. అంటే, ఈ యూనివర్సిటీలో సగానికి పైగా విద్యార్థులు విదేశీయులే కావడం గమనార్హం. ఇల్లినాయిస్ టెక్ తర్వాతి స్థానాల్లో కార్నెగీ మెలన్ యూనివర్సిటీ (44%), స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (42%) ఉన్నాయి. నార్త్ఈస్టర్న్ యూనివర్సిటీ, న్యూ స్కూల్, కొలంబియా యూనివర్సిటీలలోనూ అంతర్జాతీయ విద్యార్థుల వాటా 40 శాతంగా నమోదైంది. ప్రఖ్యాత జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీలో 39 శాతం, న్యూయార్క్ యూనివర్సిటీ (ఎన్‌వైయూ)లో 37 శాతం, క్లార్క్ యూనివర్సిటీలో 34 శాతం మంది విదేశీ విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ జాబితా కేవలం కొన్ని యూనివర్సిటీలకే పరిమితం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన హార్వర్డ్ యూనివర్సిటీలో 28 శాతం, కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కాల్‌టెక్)లో 32 శాతం, యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో 31 శాతం, బోస్టన్ యూనివర్సిటీలో 30 శాతం, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ)లో 30 శాతం మంది అంతర్జాతీయ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం30 (పల్లె వెలుగు ) దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (30.05.2025) శ్రీ ఉపేంద్ర భాగవతార్, మైదుకూరు, నంద్యాల జిల్లా వారిచే బసవపురాణంపై హరికథాగానం ఏర్పాటు చేయబడినది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని శ్రీ యం.మధు, హార్మోనియం సహకారాన్ని శ్రీ సింహాచలం అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా చేసుకోవాలి

**శారీరక,మానసిక ఆరోగ్యానికి యోగ ఒక సంజీవని**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



భీమవరం చీఫ్ బ్యూరో మే 30 పల్లె వెలుగు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భీమవరంలోని అల్లూరి సీతారామరాజు సాంస్కృతి కేంద్రం ప్రాంగణంలో యోగ అభ్యసన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. సుమారు 150 మంది పాల్గొన్న కార్యక్రమంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం అభ్యాసన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను దిన చర్యగా చేసుకుంటే సంపూర? ఆరోగ్యం కలుగుతుందన్నారు. శారీరక,మానసిక దృఢత్వానికి యోగ సంజీవని అన్నారు. మహిళలలో స్ఫూర్తి నింపేందుకు తాను ప్రతి రోజు యోగా కార్యక్రమానికి హాజరవుతున్నానన్నారు. మహిళలు తమ జీవిత భాగస్వామికి కూడా యోగ పై అవగాహన కల్పించి కలిసి యోగా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. జిల్లా, డివిజన్, గ్రామ, వార్డు స్థాయిలలో కూడా ఈ యోగా కార్యక్రమాలు ప్రతిరోజు జరుగుతున్నాయని ప్రజలు వారి సమీప ప్రాంతాలలో జరిగే యోగా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, జిల్లా లేబర్ ఆఫీసర్ ఎ.లక్ష్మి, అల్లూరి సీతారామరాజు సంస్కృతిక కేంద్రం అధ్యక్షులు సుబ్బరాజు, కార్యదర్శి చెరుకువాడ సుబ్రహ్మణ్యం రాజు, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంకాళమ్మ వారికి విశేష పూజలు



శ్రీశైలదేవస్థానం, శ్రీశైలం30 పల్లె వెలుగు )లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (30.05.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతురుజేలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన దమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కరా?భరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

## జూన్ 2 న రుద్రవరం గ్రామ దేవస్థానముల భూముల వార్షిక కౌలు బహిరంగ వేలం ప్రకటన

రుద్రవరం ప్రతినిధి మే 30 (పల్లె వెలుగు: రుద్రవరం గ్రామ ప్రజల, గ్రామ పెద్దల, గ్రామ గ్రూప్ దేవస్థానాల కార్యనిర్వాహక అధికారి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించబడిన సమావేశంలో, గ్రామంలో వెలసిన పవిత్ర దేవాలయములైన: శ్రీ శ్రీ శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి వారి దేవస్థానం, శ్రీ భాస్కర నందీశ్వర స్వామి వారి దేవస్థానం మరియు శ్రీ దొర్వి చెంచులక్ష్మీ సమేత నృసింహ స్వామి వారి దేవస్థానంల అధీనంలో ఉన్న హక్కు భుక్త భూములు వార్షికంగా (2025-2026 సంవత్సరం కాలపరిమితికి) కౌలుకు బహిరంగ వేలం ద్వారా ఇవ్వాలని తీర్మానించబడింది. ఈ వేలం 02 జూన్ 2025 (సోమవారం) ఉదయం గం.10:00 గంటలకు రుద్రవరంలో గల శ్రీ భాస్కర నందీశ్వర స్వామి వారి దేవస్థానంలో, దేవదాయ శాఖ అధికారులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో జరగనుంది. కావున, ఈ కౌలుకు ఆసక్తి కల పాటాదారులు విచ్చేసి బహిరంగ వేలంలో పాల్గొనవలసిందిగా గ్రూప్ దేవస్థానాల కార్యనిర్వాహక అధికారి తెలిపారు.



# వెన్నుపోటు దినం కాదు ప్రాయశ్చిత్తదినం జరుపుకోండి...

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు... ఐదేళ్లు విధ్వంసం గుర్తుగా జగన్మోహన్ రెడ్డి వైసీపీ పార్టీ ప్రాయశ్చిత్త దినం జరుపుకోవాలి ... ప్రజలు 151 సీట్లు ఇస్తే వారికి వెన్నుపోటు పొడిచింది జగన్మోహన్ రెడ్డి...




**కొత్తపేట చీఫ్ బ్యూరో మే 30 పల్లెవెలుగు** మద్యం కుంభకోణంలో దర్యాప్తు వేగం అందుకుంటున్న కొద్దీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలవర పడుతున్నట్లున్నారని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి కలవరపాటు ఎక్కువ దర్యాప్తు ఎక్కువ వేగం అందుకున్న కొద్దీ ఈ వ్యవహారంలో సిట్ అధికారులు నేరంతో ప్రత్యక్ష, పరోక్ష సంబంధం ఉన్న వారిని అరెస్టు చేస్తుండటంతో జగన్ ఉలిక్కిపడుతున్నారు. లిక్కర్ కుంభకోణం, జెత్వానీ కేసుతో పాటు ఇతర కేసుల్లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అరెస్ట్ కావడం,అధికారులు జైలుకు వెళ్ళాల్సి రావడం గత ప్రభుత్వ నిర్వాకం కాదా.. అవినీతి సామ్రాట్ జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అక్రమ సొమ్ము రాష్ట్రంలో ఏరులై పారింది. తన ఏలుబడిలో ఏం జరిగిందో జనానికి గుర్తులేదన్నట్టుగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా దోచుకొని ఇప్పుడు చంద్రబాబే కుంభకోణాలకు పాల్పడ్డారని చెబుతుండటం ఆయన విపరీత మనస్తత్వానికి నిదర్శనం అన్నారు జూన్ 4వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాలు ట్కసీపీ ని 11 సీట్లకే పరిమితం చేశాయి. ఫలితాలు వెల్లడైన రోజును ప్రజలు తనకు వెన్నుపోటు పొడిచారని జగన్ భావించడం ఆయన విపరీత మనస్తత్వానికి నిదర్శనమ ని వైసీపీ నిర్వహించాల్సింది వెన్నుపోటు దినాలు కాదు. ప్రాయశ్చిత్త దినాలన్నారు మహానాడు విజయవంతం కావడం చూసి వైసిపి నేతలు ఓర్వలేకపోతున్నారని విధ్వంసాలు, దహనాలు తప్ప వారికి వేరే ఆలోచనలు ఉండవుని లోకేష్ మాకు భవిష్యత్తు నాయకుడుఆయన ఎదుగుదలను చూసి తట్టుకోలేని వైసిపి నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు అవినీతిపరులు అవినీతి గురించి మాట్లాడడ%శీ% హాస్యాస్పదంగా ఉందన్నారు.

# కడప మహానాడు సూపర్ సక్సెస్





## జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత కడపపై జగన్ కు భ్రమలు తొలగిపోయాయన్న మంత్రి సవిత

**కడప చీఫ్ బ్యూరో మే 30 పల్లెవెలుగు** చరిత్రలో నిలిచిపోయేలా కడప గడపలో నిర్వహించిన టీడీపీ కడప మహానాడు సూపర్ సక్సెస్ అయ్యిందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఆనందం వ్యక్తంచేశారు. మహానాడు విజయవంతానికి కృషి చేసిన టీడీపీ ఉమ్మడి కడప జిల్లా నాయకులకు, కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కడప మహానాడు విజయంతం కావడంతో, గురువారం నగరంలోని ఓ హెూటల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర టీడీపీ నాయకులతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. కడప మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ఆమె పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. చరిత్రలో నిలిచిపోయేలా కడప గడపలో టీడీపీ మహానాడు సూపర్ సక్సెస్ అయ్యిందన్నారు. ఉమ్మడి కడప జిల్లా టీడీపీ నాయకులు,

కార్యకర్తలు ఐక్యంగా, సమన్వయంగా మహానాడును దిగ్విజయంగా నిర్వహించారు. మహానాడు నిర్వహణకు నియమించిన 13 కమిటీ సభ్యులు కూడా ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. మహానాడు విజయవంతమవ్వడంలో తాను కూడా భాగస్వామ్యం కావడం అదృష్టమన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది... చేస్తుందీ కూడా సీఎం చంద్రబాబునాయుడేనన్నారు. రాయలసీమ అభివృద్ధిపై . సీఎం చంద్రబాబుకు ప్రత్యేక విజన్ ఉందన్నారు. రాయలసీమలో 2019 వరకూ టీడీపీ హయాంలో రూ.13 వేల కోట్లను నీటిపారుదల ప్రాజెక్టులకు ఖర్చు చేశామన్నారు.

**కడప గడ్డ టీడీపీకి అడ్డా...** రాయలసీమ అభివృద్ధి టీడీపీతోనని, రక్తం పారేచోట అభివృద్ధి బాటలు వేయిస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. టీడీపీ మహానాడు విజయంతం కావడంతో కొన్ని దుష్టశక్తులు కుమిలిపోతున్నాయన్నారు. కడప తమ గడ్డ అని నిన్నటి భీరాలు పలికిన కొందరికి నిన్నటి మహానాడుతో భ్రమలు తొలిగిపోయాయయన్నారు. టీడీపీకి కడప గడ్డ అడ్డా అని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలి

## ఆసుపత్రిలో అదనపు పార్కింగ్ స్థలాలను గుర్తించండి ఆసుపత్రిలోని అంతర్గత రోడ్లను మెరుగుపరచండి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్.



**పల్లెవెలుగు కర్నూలు బ్యూరో** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు వైద్యులు, ఇతర అధికారులను ఆదేశించారు. స్టేట్ గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధిపై ప్రభుత్వ సర్వజన వైద్యశాల అధికారులు, మున్సిపల్, హార్టికల్చర్, తదితర అధికారులతో మంత్రి టి.జి.భరత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి మరియు ప్రజలకు సేవలను అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి యొక్క అన్ని సమస్యలను తెలియజేసినట్లయితే వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు, వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలియజేశారు. మంత్రి మాట్లాడుతూ అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, రోగులు మరియు పేషెంట్ అటెండెంట్లు మరియు ఆసుపత్రికి వచ్చే ప్రజల కోసం గుర్తించబడిన పార్కింగ్ స్థలాలను మెరుగుపరచాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. అత్యవసర ప్రాంతాల నుండి వార్డులకు ఇతర క్లిష్టమైన ప్రాంతాలకు ట్రాలీలు, వీల్‌చైర్‌ల కదలిక కోసం ప్రత్యేకంగా అంతర్గత రోడ్లను మెరుగుపరచడానికి సూచనలు జారీ చేశారు. ఆసుపత్రిలోకి రావడానికి 2వ గేట్‌ను తెరవడానికి, దానిని త్వరలో అందుబాటులోకి తీసుకురావడానికి, వాహనాలు మరియు రోగుల స్వేచ్ఛా ప్రవాహానికి లోపలికి మరియు బయటికి ప్రవేశ ద్వారాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో అన్ని %జజుం% కెమెరాలు పనిచేస్తున్నాయని నిర్ధారించుకోవడానికి మరియు క్లిష్టమైన ప్రాంతాలలో అవసరమైతే కొనుగోలు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ %జు% స్కాన్ యంత్రాలను ఉపయోగించుకోవాలని, అన్ని ఐసీయూలు, ఓటీలు వెంటిలేటర్లు వంటి క్లిష్టమైన పరికరాలలో %ఖూా%/జనరేటర్/ఇన్వర్టర్ సౌకర్యం/కనెక్షన్ ఉండేలా చూడాలని అన్నారు. సీఎంఎస్ మోడ్‌లో విద్యుత్ పరికరాలు, ఏసీలు, జనరేటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో మరిన్ని విద్యుత్ పరికరాల నిర్వహణ ఉన్నందున వెంటనే ఏఈని నియమించాలని జెడ్పీ సీఈఓ, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్‌ఈతో మాట్లాడి ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో ఆసుపత్రిలో ప్రాధాన్యతా ప్రాతిపదికన ఆక్సిజన్ పైపులైన్ల నిర్వహణను నిర్ధారించాలని, ఏదైనా లీకేజీ నోటీసు ఉంటే సరిదిద్దడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎం.సి.హెచ్ బ్లాక్‌లో కఠినమైన సందర్శకుల విధానాన్ని ప్రారంభించాలన్నారు. సాధారణ మరియు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ యొక్క కఠినమైన వ్యర్థాల నిర్వహణ సరిగ్గా చేయాలన్నారు. ఆసుపత్రిలో అగ్నిమాపక భద్రతా పరికరాలు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవడానికి మరియు జిల్లా అగ్నిమాపక అధికారితో గ్యాప్ విశ్లేషణ తీసుకోవడానికి మరియు ఛార్జీల భద్రతపై అన్ని భద్రతా సిబ్బందికి శిక్షణ పొందేలా చూడాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్లోని లేఔట్ ప్రకారం ప్రణాళిక బద్ధంగా మొక్కలను నాటేలా చర్యలు తీసుకోవాలని ఆర్టికల్చర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి డిజిటలైజేషన్ ఓపీ, ఐపీ, ఫార్మసీ, డయాగ్నోసిస్ మరియు డిశ్చార్జ్ సారాంశం వంటి ఆసుపత్రి డిజిటలైజేషన్‌ను మెరుగుపరచడానికి మరియు అధునాతన సాఫ్ట్‌వేర్‌లను స్వీకరించడం ద్వారా సంవత్సరం చివరి నాటికి దానిని పూర్తిగా కాగితరహితంగా మార్చాలన్నారు, ఏదైనా పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసి ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వ్యర్థ ఇనుప స్క్రాప్‌ను వెంటనే ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు, ఆర్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌కు మద్దతు ఎఫెక్ట్: టర్కీకి భారత్ షాక్.. ఇండిగోకు కీలక ఆదేశాలు

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ బాహాటంగా మద్దతు పలకడంపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తోంది. ఇందులో భాగంగా, టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో కుదుర్చుకున్న విమానాల లీజు ఒప్పందాన్ని మూడు నెలల్లోగా రద్దు చేసుకోవాలని ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోను కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాల్లో రాజీ పడేది లేదని ఈ చర్య ద్వారా కేంద్రం మరోసారి గట్టి సంకేతాలు పంపినట్లయింది. ఇండిగో సంస్థ టర్కిష్ ఎయిర్‌లైన్స్ నుంచి రెండు బోయింగ్ 777 విమానాలను లీజుకు తీసుకుని నడుపుతోంది. ఈ లీజు ఒప్పందం మే 31తో ముగియాల్సి ఉండగా, మరో ఆరు నెలల పాటు పొడిగించాలని ఇండిగో పౌర విమానయాన మంత్రిత్వ శాఖను అభ్యర్థించింది. అయితే, ఈ అభ్యర్థనను మంత్రిత్వ శాఖ తిరస్కరించింది. ప్రయాణికులకు తక్షణమే ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, ఇండిగో విజ్ఞప్తి మేరకు కేవలం మూడు నెలల పాటు, అంటే 2025 ఆగస్టు 31 వరకు మాత్రమే గడువు పొడిగించినట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ గడువును ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్ళీ పొడిగించేది లేదని తేల్చి చెప్పింది. "ఇండిగో సంస్థ ఈ డంప్ లీజు విమానాల ఒప్పందాన్ని పొడిగించిన మూడు నెలల కాలంలోగా, అంటే 2025 ఆగస్టు 31 లోపు, టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో రద్దు చేసుకుంటుందని హామీ ఇచ్చిన మీదట, ఇదే చివరి అవకాశంగా ఈ పొడిగింపు మంజూరు చేయబడింది.

# కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి...ఎం.పి బస్తిపాటి నాగరాజు



**పల్లెవెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామీణ ప్రాంతాలన్నీ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు మండలం రేమట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఊరవాకిలిని కే.డి.డి. సి బ్యాంక్ చైర్మన్ విష?వర్ధన్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు...అనంతరం ఎం.పి నాగరాజు గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యల పై ఆరా తీశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపి ప్రభుత్వం పంచాయితీ నిధులను దారి మల్లించి గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీ లకు ప్రత్యేక నిధులు విడుదల చేసి అభివృద్ధి చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ద వెంకన్న , గ్రామ టిడిపి నాయకులు ఊరవాకిలి వెంకటేశ్వర్లు , శేఖర్ , రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన జాబ్ మేళా..

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి సహకారంతో నిర్వహించిన జాబ్ మేళాలో 112 మంది ఎంపిక..



**ఏలూరు/నూజివీడు,చీఫ్ బ్యూరో మే,30** :నంది పత్రిక రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాకు రాష్ట్రంలో 13 ప్రముఖ కంపెనీ ప్రతినిధులు హాజరు కాగా 600 మంది యువతీ, యువకులు హాజరయ్యారని, ముందుగా రిజిస్ట్రేషను కార్యక్రమాలు,ఇంటర్వ్యూలు, తర్వాత సర్టిఫికెట్లు పరిశీలన చేశామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యన్.జితేంద్రబాబు తెలిపారు. అందులో వివిధ కంపెనీల ద్వారా 112 మంది అర్హత సాధించారన్నారు. కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి, స్మరణ్ రాజ్, జిల్లా ప్లేస్మెంటు అధికారి కె.ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కో– ఆర్డినేటర్లు వి.రవిశ్యామ్, ఆర్.ఫణికుమార్,యస్.సునీల్ కుమార్,కె.రాంబాబు, వి.కిషోర్, డి.రామకృష? నాయుడు,వివిధ కంపెనీల ప్రతినిధులు,వారి టెక్నికల్ బృందం,ప్రజా ప్రతినిధులు, నిరుద్యోగ యువత వారి కుటుంబ సభ్యులు,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# బాల్య వివాహ నిరోధక చట్టం పై అవగాహన సదస్సు"




**పల్లెవెలుగు కర్నూలు బ్యూరో** స్టేట్ లీగల్ సర్వీసెస్, అమరావతి వారి ఆదేశాల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "బాల్య వివాహ నిరోధక చట్టం " పై పురోహితులకు, పాస్టర్స్ కు, గవర్నమెంట్ కాజి లకు, టెంపుల్స్ ఏ. ఓ. లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో జడ్జి మాట్లాడుతు ఎవరైనా గాని బాల్య వివాహాలు చేయమని మీ దగ్గరికి వస్తే మీరు సంబధిత శాఖ లకు గాని 15100 టోల్ ఫ్రీ నంబర్ కు గాని తెలియ జె స్తే వెంటనే ఆ వివాహాన్ని అపి వేస్తామని తెలిపారు. అలాగే కొత్త చట్టాల ప్రకారం బాల్య వివాహాలు చేసిన వారికి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష కలదని తెలిపారు. ఐసీడీస్ ఆఫీసర్ శారద మాట్టాడుతూ ప్రతి గ్రామములో గ్రామ కమిటీ లు కలవని వారికి బాల్య వివాహ లపై సమాచారం యిస్తే వెంటనే వారు ఆ వివాహన్ని అపి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేస్తారని తెలిపారు. కర్నూలు సీడీపీఓ అనురాధ మాట్టాడుతూ అంగన్వాడీ వర్కర్స్ ఎవరికైనా బాల్య వివాహ లపై సమాచారం తెలిస్తే వెంటనే మహిళ పోలీసు లకు మరియు ఐసీడీస్ ఆఫీసర్ లకు గాని సమాచారం ఇవ్వాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఉమాదేవి మాట్లడుతూ చిన్న పిల్లలకు వివాహాలు చేయడం వలన వచ్చే అనారోగ్య సమస్య లను గురించి వివరించారు. మహిళా పోలీస్ యస్. ఐ. కిరణ్ మాట్టాడుతూ బాల్య వివాహాలు చేసిన వారికి మరియు చేయించిన వారికి కఠిన శిక్షలు కలవని తెలిపారు. ఆనంతరం బాల్య వివాహ నిరోధక చట్టం పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సదస్సు లో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ మరియు టెంపుల్ ఈవోస్,కర్నూలు నగర బ్రాహ్మణ సంఘము అధ్యక్షులు సండే చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు కంచు గంటల శ్యాంసుందర్, గవర్నమెంట్ ఖాజీ మౌలానా సయ్యద్ అక్బర్ పాహషా రషది,పాస్టర్ కృపాదానం రాజు, అంగన్వాడి కార్యకర్తలుపాల్గొన్నారు.

# బిల్లు కట్టకపోతే నీళ్ల కనెక్షన్ కట్": జలమండలి పేరుతో ఫేక్ మెసేజ్‌లు, జాగ్రత్త!

సైబర్ నేరగాళ్లు ఇటీవల కాలంలో విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు. సామాన్యుల నుంచి ప్రభుత్వ సంస్థల వరకు ఎవరినీ వదలడం లేదు. తాజాగా వీరు జలమండలి వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. నల్లా బిల్లులు వెంటనే చెల్లించకపోతే మీ కనెక్షన్ తొలగిస్తామంటూ బెదిరింపు సందేశాలు పంపిస్తూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ముందుగా జలమండలి వినియోగదారుల ఫోన్ నంబర్లకు వాట్సాప్ సందేశాలు పంపుతున్నారు. "మీరు నల్లా బిల్లు సకాలంలో చెల్లించలేదు. తక్షణమే చెల్లించకపోతే మీ నీటి సరఫరా నిలిపివేయబడుతుంది" అంటూ ఈ సందేశాలలో హెచ్చరిస్తున్నారు. ఈ మాటలు నమ్మి ఆందోళనకు గురైన కొందరు వినియోగదారులు, ఆ సందేశాలకు స్పందిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన నేరగాళ్లు, ఏపీకే ఫైల్స్‌ను వినియోగదారుల ఫోన్లకు పంపిస్తున్నారు. ఈ ఫైల్స్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్న వెంటనే, వినియోగదారుల ఫోన్ సైబర్ నేరగాళ్ల నియంత్రణలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఈ మోసపూరిత వ్యవహారం జలమండలి అధికారుల దృష్టికి రావడంతో వారు తక్షణమే స్పందించారు. ప్రస్తుతం వినియోగదారులకు వస్తున్న ఈ తరహా సందేశాలు జలమండలి పంపుతున్నవి కావని స్పష్టం చేశారు. ప్రజలు ఎవరూ ఇలాంటి తప్పుడు సందేశాలకు స్పందించవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని జలమండలి అధికారులు సూచించారు.

# తాగునీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ తొలగింపు



## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**పల్లెవెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో తాగునీటిని ఎవరైనా వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య కొళాయి కనెక్షన్ తొలగించడం జరుగుతుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ప్రకాష్ నగర్, సంకల్‌బాగ్, ధర్మపేట, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఎమ్రప్రకాశ్ నగర్ నందు మున్సిపల్ తాగునీటితో కొందరు రహదారులను శుభ్రం చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత గృహాల ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో డిఈఈ మనోహర్ రెడ్డి తాగునీటిని వృథా చేస్తున్న ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించారు. అదేవిధంగా కమిషనర్ పరిమళ నగర్, ప్రభుత్వ ఆసుపత్రిల్లోని అన్న క్యాంటీన్‌లను పరిశీలించారు. ఆహార నాణ్యత ప్రమాణాలు, శుభ్రత పనులపై ఆరా తీశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి, నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నామని, అయితే దీనిని కొందరు ఇంటి అవసరాలకు వినియోగించుకోకుండా, వాహనాలను, రహదారులను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్‌లకు వాడడం మంచిది కాదన్నారు. ఇది ఏమాత్రం సబబు కాదని, వాటికి ఇతర నీటిని వినియోగించుకోవాలని సూచించారు. నగరంలో వేసవి తీవ్రత ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, కొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు రోజులకు నీటిని అందించిన దాఖలాలు సైతం ఉన్నాయన్నారు. ఇప్పటికి కొన్ని కాలనీలకు ప్రతిరోజూ నీళ్ళు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, దీనిని కొందరు గ్రహించకపోవడం బాధాకరమన్నారు. నీళ్ళు ప్రాణాధారమని, వాటిని వృథా చేస్తే భావితరాలకు కన్నీరే మిగులుతాయన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తాగునీటిని వాహనాలు, రహదారుల శుభ్రత, గార్డెనింగ్‌లకు వినియోగించరాదని పేర్కొన్నారు. ట్యాబ్‌లను ఓపేన్ చేసి వదిలేయడం, ఇంటి ఓవర్ హెడ్ ట్యాంకులకు ఓవర్ ఫ్లో చేసి నీటిని దుర్వినియోగం పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, ట్యాబ్ కనెక్షన్ తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# విజయదుర్గ సన్నిధిలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



**కడప చీఫ్ బ్యూరో మే 30 పల్లెవెలుగు** టీడీపీ మహానాడు విజయవంతం కావడంలో ప్రజలు, టీడీపీ కార్యకర్తలతో పాటు ప్రకృతి కూడా కీలక పాత్ర పోషించిందని జిల్లా ఇన్చార్జి మంత్రి పేర్కొన్నారు. నగరంలోని శ్రీ విజయదుర్గా దేవీ ఆలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డితో కలిసి జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందరరేగా తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా కడపలో నిర్వహించిన టీడీపీ మహానాడు విజయవంతమైందన్నారు. మూడు రోజుల పాటు సాగిన మహానాడును ఉమ్మడి కడప జిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసి మెలిసి విజయవంతం చేశారన్నారు. ప్రకృతి కూడా తన వంతుగా సహకరించి, టీడీపీ మహానాడును విజయవంతం చేసిందన్నారు. అంతకుముందు మంత్రి సవిత... శ్రీ విజయదుర్గా దేవీ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గోత్ర నామాలతో పూజలు నిర్వహించి, మంత్రోచ్ఛారేణల మధ్య ఆశీర్వచనం అందించారు. ఆలయ తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి సవితను, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును, ఇతర టీడీపీ నాయకులను ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమలో టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడే ప్రతి వైకాపా నాయకుడికి సముచిత స్థానం కల్పిస్తాం

## వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప



**అమరాపురం పల్లెవెలుగు మే 30:** మండల పరిధిలోని గౌడనకుంట గ్రామ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణం నందు మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప హాజరైనారు. వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ మరొక్కసారి ముఖ్యమంత్రి చేసుకుందామని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. గత వారం మండల స్థాయి అనుబంధ కమిటీ నాయకులను పార్టీ అధిష్టానం ప్రకటించడం జరిగింది. ఈ అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ మీకు ఇచ్చినటువంటి పదవికి న్యాయం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని ఏ కష్టం వచ్చినా వారికి తోడుగా ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయవలసిందిగా ఆయన కోరారు. అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో అనుబంధ కమిటీలు పుష్కలంగా ఉన్నాయని ఆ కమిటీలో ఎవరినైతే చేర్చాలో వాళ్ళు ఆ గ్రామంలో పార్టీ కోసం కష్టపడిన వాళ్లు అయి ఉండాలని వారికి పార్టీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని గుర్తు చేశారు. అలానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని ప్రభుత్వం పై వ్యంగ్యస్త్రాలు విసిరారు. సాంఘిక అభివృద్ధి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంతా మంచిదేమో అన్నారు సంక్షేమం అంటే ఈ ప్రభుత్వానికి నచ్చని పని అని, అందుకే విద్య వైద్య రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేయడం, పొలిటికల్ డెవలప్మెంట్ అంటే రెడ్బుక్ పాలనతో ప్రశ్నించిన వారి మీద అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో దళితులు మైనారిటీలు అణగారిన వర్గాల మీద దాడులు జరగడం చాలా హేమమైన చర్య కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్సిఆర్బి వివరాల ప్రకారం దేశంలో దళితులపైన జరుగుతున్న దాస్టికాలు ఏపీలోనే అధికంగా జరుగుతున్నాయని ఆరోపించారు. అనంతరం మండల స్థాయి పార్టీ భవిష్యత్తు కార్యాచరణలపై మాట్లాడుతూ పార్టీలో అంతర్గత విభేదాలు సర్వసాధారణమని రాబోవు రోజులలో ప్రతినెల మండల పర్యటన కార్యక్రమం నిర్వహిస్తామని, వ్యక్తుల వెనుక నడిచే కార్యకర్తగా కాకుండా పార్టీని నమ్ముకుని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలను అనుసరిస్తూ పార్టీని బలోపేతం చేసి రాబోయే లోకల్ బడి ఎన్నికల్లో సత్తా చాటాలని మండల నాయకుల సమక్షంలో హాజరైన నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు, ఎంపీపీ ఈరన్న, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివన్న, బీసీ సెల్ అధ్యక్షులు శివకుమార్, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు చిత్తయ్య, వైస్ ఎంపీపీ కృష?మూర్తి, రంజిత్ కుమార్, మాజీ డైరెక్టర్లు వీరకేతరాయ, గగన, సర్పంచ్ లు, ఎంపీటీసీలు నారాయణ గౌడ్, హనుమంతరాయప్ప, నాగభూషణం, మంజునాథ్, వార్డు మెంబర్లు, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల




**అమరాపురం పల్లెవెలుగు మే 30:** మండల పరిధిలోని హేమావతి గొల్లరహట్టి గ్రామం నందు వివాహ మహోత్సవ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు స్థానిక నాయకులతో కలిసి వధూవరులు ఐశ్వర్య వెడ్స్ శ్రీధర్ లను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, పంచాయతీ మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, టీచర్ రఘునాథ్, మాజీ టెంపుల్ చైర్మన్ జగన్నాథ్, టిఎన్టియుసి అధ్యక్షులు రామచంద్ర యాదవ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కృష?మూర్తి, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, మడకశిర రవికుమార్, సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కర్రేగౌడ్, కేంకేర తిప్పే స్వామి, శివన్న, గుణహళ్లి శ్రీరామ్, ఉమేష్, దయానంద్, కోరేవ్ పాతేగౌడ్, చిత్తప్ప, రమేష్, మాజీ కన్వీనర్ గోవిందరాజు, డీలర్ గౌడప్ప, మాజీ బూత్ ఇంచార్జ్ శ్రీనివాస్, యాదవ్ గొల్లర హట్టి యువకులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం క్రింద ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చిన శాస్త్రవేత్తలు....



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 30 పల్లెవెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ఆర్ కృషా?పురం,బాచేపల్లి, పెద్ద కందుకూరు గ్రామాలలో శుక్రవారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణను ఇచ్చారు. వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కృష?మూర్తి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు భూసారాన్ని పెంపొందించుకునేందుకు మెలకువలను వివరించారు. భూసార ఆధారిత వ్యవసాయము, ఎరువుల యాజమాన్యం, మోతాదుని గురించి వివరించారు. కంది వేరుశనగ కుర్ర మొక్కజొన్న వరి పంటల్లో చర్యలు.. విత్తన శుద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్త ఆదినారాయణ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


# వృద్ధులు డే కేర్




“ పార్వతి అమ్మకి నాన్నకి లంచ్ బాక్స్ పెట్టావా! అని అడిగాడు భాస్కర్ తను ఆఫీసుకు తయారవుతూ తన భార్య రాధికని “ పెట్టానండి ఇద్దరూ స్నానాలు చేసేసి డ్రెస్ మార్చుకుని టిఫిన్ తినేసి మందులు వేసుకుని రెడీగా కూర్చున్నారు అంది రాధిక. మరి ఇద్దరికీ సాయంకాలం టిఫిన్ కూడా రెడీ చేసావా! అని అడిగాడు భాస్కర్. అన్ని రెడీగా ఉన్నాయి నేను బట్టలు మార్చుకుని వస్తున్నాను ఆఫీస్ దగ్గర దింపేయండి అ%శీ%ది రాధిక రాధిక బట్టలు మార్చుకుని వచ్చేలోగా తల్లిని తండ్రిని కార్లో కూర్చోబెట్టి వచ్చాడు భాస్కర్. అందరూ కలిపి బయలుదేరి రామారావు పేట లో ఉన్న ఇంటి ముందు కార్ ఆపి హారన్ కొట్టాడు. ఇంతలో లోపలి నుంచి ఒక కేర్ టేకర్ పరిగెత్తుకుంటూ వచ్చి ఆ ముసలి దంపతులను లోపలికి తీసుకెళ్ళింది. “బై నాన్న బై అమ్మ అంటూ భాస్కర్ కారులో కూర్చుని రాధిక ని ఆఫీస్ లో దింపేసి తన ఆఫీసుకి వెళ్లిపోయాడు. ఇది ప్రతిరోజు జరిగే పని. భాస్కర్ నారాయణమ్మ రాఘవయ్య దంపతులకు ఏకైక సంతానం. చిన్నప్పటినుంచి తల్లి తండ్రి అంటే చాలా ప్రేమ భాస్కర్ కి. రాఘవయ్య పల్లెటూర్లో టీచర్ గా పని చేస్తూ ఉండేవాడు. రిటైర్ అయిన తర్వాత ఆ ఊర్లో ఉండలేక కొడుకు దగ్గరికి వచ్చేసారు ఆ ముసలి దంపతులు. భాస్కర్ రాధిక కూడా ఇద్దరు ఉద్యోగస్తులే. ఇంట్లో ఎవరు ఉండరు. ఉదయం నుంచి సాయంకాల వరకు ఆ ముసలి దంపతులు ఒక్కళ్ళే ఇంట్లో ఉండాలి. ఆ ముసలి వాళ్ళిద్దర్నీ చూడడానికి పని వాళ్ళని పెట్టిన వాళ్లు ఎక్కువ కాలం ఉండే వాళ్ళు కాదు. ఇంట్లో ఏదో ఒక వస్తువు మాయం చేసి చెప్పా పెట్టకుండా వెళ్లిపోయేవారు. రాను రాను పాపం కొడుకు కోడలు తిరిగి వచ్చేవరకు అలా ఒంటరిగా కూర్చుని ఉండడం ఈలోగా వాళ్లకు ఏదైనా అవసరమైతే అతి కష్టం మీద వాళ్లే తీసుకోవడం ఇవన్నీ చెప్పలేక కళ్ళల్లో దిగులు కనబడుతుండడం చూసి భాస్కర్ చాలా బాధపడేవాడు రాధిక దగ్గర. ఒకరోజు” పోనీ నేను ఉద్యోగం మానేయనా అని అడిగింది రాధిక గవర్నమెంట్ ఉద్యోగం ఎలా మానేస్తాం ఇంకా బోల్డంత సర్వీస్ ఉంది అన్నాడు భాస్కర్. వాళ్లకు మటుకు ఏం తోస్తుంది. ఎంతసేపని టీవీ చూస్తారు. మాట్లాడే మనిషి ఉండరు. ఆ దంపతులిద్దరూ మాట్లాడుకుంటూ ఉండాలి. పాపం నిజంగా చాలా ఇబ్బంది అనుకునేవాడు భాస్కర్. ఒక రోజు ఈనాడు పేపర్ లో వచ్చిన ప్రకటన చూసి చాలా ఆనందపడ్డాడు. వెంటనే ఒకరోజు ఎవరికీ చెప్పకుండా వెళ్లి వివరాలు కనుక్కుని వచ్చాడు. అది వృద్ధాశ్రమం కాదు. అనాథ శరణాలయం అంతకన్నా కాదు. ఉద్యోగస్తులైన వారి చిన్న పిల్లలను చూడడానికి నగరాల్లో డేకేర్లు ఉంటాయి. అలాగే అనేక కారణాలవల్ల పగలంతా వృద్ధులు ఒంటరిగా ఉండవలసి వస్తే పగలంతా వారి బాధ్యతలను చూడడానికి పెట్టిన ఒక డే కేర్ లాంటిది. ఇది మంచం మీద ఉండి ఏదో ఒక అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులను వీళ్ళు చేర్చుకోరు . తమ పని తాము చేసుకో గలిగిన వాళ్ళని మాత్రమే చేర్చుకుంటారు. ఇక్కడ ఒక లైబ్రరీ ఉంటుంది టీవీ ఉంటుంది. కానారేన్స్ హాల్ ఉంటుంది డైనింగ్ హాలు మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవడానికి బెడ్స్, సమయానికి మందులు, ఆహారం పెట్టే కేర్ టేకర్లు ఉంటారు. అందరూ కూర్చుని మాట్లాడుకోవడానికి గార్డెన్లో కుర్చీలు వేసి ఉంటాయి. వాకింగ్ చేయడానికి వీలుంటుంది. అందుబాటులో ఒక డాక్టర్ గారు కూడా ఉంటారు అని ఆ నిర్వాహకురాలు సావిత్రి చెప్పిన మాటలు విని అక్కడున్న పరిస్థితులు వాతావరణం చూసి చాలా ఆనందపడ్డాడు భాస్కర్. ఉదయం ఇక్కడ దింపేసి సాయంకాలం వచ్చేటప్పుడు తీసుకు వెళ్లాలి. మధ్యాహ్నం పూట టీ బిస్కెట్స్ పెడతారని చెప్పింది ఆ ఆశ్రమం నిర్వాహకురాలు సావిత్రి ఈ విధానం చాలా బాగుంది. అమ్మానాన్నల గురించి దిగులు లేదు. వాళ్లకి మిగతా వృద్ధులతో కాలక్షేపం అవుతుంది. వృద్ధాశ్రమంలో ఉన్నట్లుగా ఉండదు. ఇది చాలా బాగుందని అనుకున్నాడు భాస్కర్. ఇంటికి వచ్చి తల్లికి తండ్రికి భార్యకి వివరాలన్నీ పూస గుచ్చినట్లు చెప్పాడు భాస్కర్. ఎప్పుడూ అదే గది, అదే మంచం, అదే టీవీ చూసి చూసి బోర్ కొట్టిన రాఘవయ్య కి ఈ పద్ధతి బాగా నచ్చింది. మరుసటి రోజు నుంచి రాఘవయ్య నారాయణమ్మ దంపతుల దినచర్యంతా మారిపోయింది. అక్కడ మనసుకు నచ్చిన వాళ్ళతో మాటలు, కాసేపు వాకింగ్, మధ్యాహ్నం పడక, అందరూ కలిసి టీవీ చూడడం వలన ఒంటరితనం దూరమైంది. సాయంకాలం కొడుకు కారుహారను వినగానే గబగబా కారు దగ్గరికి నడుచుకుంటూ వెళుతున్న ఆ దంపతులను చూసి ఆశ్రమ నిర్వాహకులు నవ్వుకునేవారు. అక్కడున్న వాళ్ళందరూ అలాంటి వాళ్లే. రోజు అదే దినచర్య. అది ఒక స్కూలు కాదు గాని. తల్లితండ్రులు రాగానే స్కూలు పిల్లలు ఎలా పరిగెత్తి వెళతారో అలాగే తమ బిడ్డలు రాగానే ఉత్సాహంగా ఇంటికి వెళ్లి పోతున్న ఆ ముసలి దంపతులను చూసి ఆ ఆశ్రమం నిర్వాహకురాలు సావిత్రి తన ఒంటరి జీవితం ఈ రకంగా సార్ధకమైనందుకు ఆనంద పడుతూ ఉంటుంది. ఎప్పుడు తెల్లవారుతుందా వృద్ధులంతా ఎప్పుడు వస్తారా అని ఎదురు చూస్తూ ఉండేది. ఈ ఆశ్రమంలో చేరిన దగ్గర్నుంచి సాయంకాలం కొడుకుతో పాటు ఇంటికి తిరిగి వచ్చినప్పుడు కారులో ఆశ్రమం కబుర్లు తల్లి తండ్రి చెబుతున్న కబుర్లు విని ఆనంద పడుతూ ఉండేవాడు భాస్కర్. కాలం మారే కొద్దీ కొత్త కొత్త సమస్యలకి కొత్త కొత్త పరిష్కారాలు వస్తున్నాయని చెప్పి ఆనందపడిపోయాడు భాస్కర్.

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 30 పల్లెవెలుగు** చాగలమర్రి మండలం తోడేండ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పాముల వెంకటరమణ యాదవ్ కుమారుడి వివాహ%శీ% చాగలమర్రిలోని డాక్టర్ సురేష్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న నేపథ్యంలో ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# రైతు సేవా కేంద్రాలకు విత్తన వేరుశనగ

**అమరాపురం పల్లెవెలుగు మే 30:** మండలంలోని బసవనపల్లి, ఆలదపల్లి, అగ్రహారం గ్రామాల రైతు సేవా కేంద్రాలకు విత్తన వేరుశనగ రావడం జరిగింది. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలకు ముందస్తుగా వేరుశనగ స్టాకు నిలువ ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. వచ్చే నెల 5 నుంచి విత్తన వేరుశనగ పంపిణీ చేయడం జరుగుతుందని, కచ్చితంగా వేసే రైతులు రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసి డబ్బు కట్టి, తీసుకోవాలని తెలియజేశారు. ఒక సంచి ధర 1674 /-రూపాయలు ఉండగా మూడు సంచుల ధర 5022/- రూపాయలు గా ఉంటుందని. మండలానికి రెండు వేల క్వింటాళ్లు రావాల్సి ఉండగా ఇప్పటివరకు 400 క్వింటాళ్లు మాత్రమే రావడం జరిగిందని మిగిలినవి త్వరలోనే అన్ని రైతు సేవ కేంద్రాలకు వస్తాయని ఆయన తెలిపారు.



# టర్కీ డ్రోన్లను ఈజీగా పట్టేసిన భారత రాడార్లు

ఒకప్పుడు యుద్ధరంగంలో సంచలనాలు సృష్టించాయని పేరుపొందిన టర్కీకి చెందిన బైరక్తార్ టీబీ2 డ్రోన్లు పాకిస్తాన్ చేపట్టిన “ఆపరేషన్ సిందూర్”లో ఘోరంగా విఫలమయ్యాయి. ఈ ఆపరేషన్ సందరరేగా పాకిస్తాన్ ప్రయోగించిన అన్ని టర్కిష్ డ్రోన్లను భారత స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థలు విజయవంతంగా కూల్చివేశాయి.

# ప్రజల సమస్యల వినతులను స్వీకరించి, సంబంధిత అధికారులు వెంటనే పరిష్కారం చేయాలి

**పాములపాడు మే 30 (పల్లెవెలుగు):**-మండల కేంద్రమైన పాములపాడులోని, ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొని, ప్రజల సమస్యల వినతులను స్వీకరించడం జరిగింది. ఈ సందరరేగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, టిడిపి నాయకులు లక్ష్మీకాంతారెడ్డి, కంభం.మోహన్ గౌడ్, వై.దానమయ్య మా గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేక చాలా ఇబ్బంది పడుతున్నామని కనుక తాటిపాడు గ్రామంలో పనిచేస్తున్న మా పాత పంచాయతీ కార్యదర్శి తిప్పన్నను మా గ్రామానికి వేయాలని కోరుతూ, మరియు గ్రామ సచివాలయానికి స్తంభాలు వేసి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న పాములపాడు గ్రామంలోని, ఎస్సీ కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాలు వేసి, కనెక్షన్లు ఇవ్వాలని కోరుచూ, మరియు ఇతర సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ప్రతి సమస్యను శ్రద్ధగా విని, తగిన శాఖల అధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ నియోజవర్గంలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో ఐదు సంవత్సరాలు పూర్తిఅయి ఆరు సంవత్సరాలు పడిన పిల్లలందరిని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత అంగన్వాడి వర్కర్లది, మండల విద్యాధికారులది, పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులదని అన్నారు. మరియు మన ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించి మనబడిని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలదని అన్నారు. ఈ గ్రీవెన్స్ కు హాజరుకాని రెండు వైద్య ఆరోగ్యశాఖల డాక్టర్లు, సోషల్ వెలేౌర్ హాస్టల్స్ వార్డెన్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఎస్ ఓ, ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ వార్డెన్, మత్స్యశాఖ, తదితర శాఖల అధికారులు ఎవరెవరు హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే తన పాలనలో ప్రధాన లక్ష్యమని , అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలు తమ సమస్య లను నేరుగా చెప్పేందుకు ఈ తరహా వేదికలు ఎంతో ఉపయోగం పడుతాయని, ప్రజలు ఎప్పుడైనా తెలియజేయాలన్నారు.. ప్రజల విశ్వాసం తనకు బలమని, వారి అవసరలే తన ప్రాధాన్యతలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సంబందిత అధికారులతో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య చర్చించి, త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ- సరోజినీ వర్జినయా, పాములపాడు మండల తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఇంచార్జ్ ఎంపీడీవో- గాయిత్రి, ఈఓఆర్డి-ఎస్.వెంకటరంగ నాయక్, అగ్రికల్చర్ ఏవో- ఫణీశ్వర్ రెడ్డి, ఎంఈఓ-బాలాజీ నాయక్, వెలుగు ఏపిఎం- ఎ.ఉమా మహేశ్వరి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో- అలివేలు మంగమ్మ, సెరికల్చర్ అధికారి ప్రసాద్, జెఈ-రాఘవేంద్ర ప్రసాద్, టిఏ- ఫయాజ్, పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల. భాగ్యమ్మ, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ ప్రసాదరావు,పంచాయతీ కార్యాలసులు పి.నాగ శేషులు, క ృష?ప్రియ, వీఆర్వోలు శివన్న, కలిముల్లా, రాముడు, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, కానిస్టేబుల్ పవన్, తదితర ప్రభుత్వ అధికారులు, పాములపాడు మండల మండల నాయకులు హరినాథ రెడ్డి, రుద్రవరం కరీం బాషా, ఇస్కాల నాగలక్ష్మి రెడ్డి, వేంపెంట కంభం.మోహన్ గౌడ్, తుమ్మలూరు వెంకటేశ్వర రెడ్డి, జూటూరు నాయిని.ఉపేంద్ర, పూసల క ృష?, పాములపాడు మేకల.రాజశేఖర్, పాములపాడు సి.గోవిందు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# కాళీమాత దేవాలయంలో జేష్ఠ మాసంప్రత్యేక పూజలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 30 పల్లెవెలుగు** ఆళ్లగడ్డ విశ్వరూపనగర్లో వెలసిన శ్రీ కాళికామాత దేవాలయంలో జేష' మాసం శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు విల్లనూరు చంద్రశేఖర ఆచారి ఆధ్వర్యంలో శ్రీ కాళికాంబకు విశేష పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో శ్రీ చక్రపూజలను, కుంకుమార్చన పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మహిళా కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# వైభవంగా కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్టమహొత్సవం



**కొత్తపల్లి- పల్లెవెలుగు:** మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామి వార్ల విగ్రహా ప్రతిష' మహొత్సవం మూడవరోజు శుక్రవారం ఎంతో వైభవంగా వేదపండితుల మంత్రోశ్చరణల నడుమ నిర్వహించారు. ఉదయం ప్రాతఃకాల పూజ, యంత్రాభిషేకములు, గర్త పూజ, విగ్రహ అభిషేకములు, ప్రతిష్ట హొమం. మూలయంత్ర హొమాలు, పునర్వస్తు నక్షత్ర యుక్త మిథున లగ్న శుభపుష్కరాంశం యందు యంత్ర, స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట వేదమంత్రోశ్చరణలతో శాస్త్రోంగా మంగళవాద్యల మధ్య గ్రామ సర్వజన వేదమూర్తుల ఆధ్వర్యంలో వైభంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రాణ ప్రతిష్ట, అలంకార మూర్తి ప్రతిష్ట, కక్షాగ్ని జ్వాల పూజ, నేత్రోన్నిలనం. బలిదానం, పూర?హుతి, కాలాశోద్వాసన, మార్జన, వేద నిర్వచనం వంటి విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ద్వజస్థంబాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ద్వజస్థంబ ప్రతిష' కార్యక్రమం చేశారు. తదనంతరం భక్తులకు, గ్రామస్థులకు స్వామి వార్ల ఆశీర్వాదాలతో తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



## ప్రసిద్ధ ఒంటిమిట్ట దేవాలయ ప్రాంగణంలో యోగాభ్యాసం" 676 మంది తో యోగాసనాలు

**వైయస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో, మే 30 :పల్లెవెలుగు** యోగ సాధనతో సంపూర? ఆరోగ్యం సాధ్యమని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు అన్నారు. శుక్రవారం యోగాంధ్ర 2025లో భాగంగా, "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" అనే నినాదంతో జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశమైన ఒంటిమిట్ట దేవాలయ ప్రాంగణంలోని దక్షిణ ద్వారము ఉద్యానవనం లో యోగాభ్యాసం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. వచ్చే నెల 21వ తేదీ వరకు యోగపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందన్నారు.రోజూ ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ శిక్షణలో 676 మంది వరకు పాల్గొని సాధన చేశారు.అక్కడే



ఏర్పాటు చేసిన యోగాంధ్ర క్యాంపియన్ ఫోటో ఆర్చ్ వద్ద ఉత్సాహంగా పలువురు సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపిఓ రాజ్యలక్ష్మి, డిఎం అండ్ హెచ్ ఓ నాగరాజు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, డి ఎస్ డి ఓ జనార్ధన రెడ్డి, ఆయుష్ ఇన్స్ట్రక్టర్ మురళి బాబు, జిల్లా పర్యాటక ఇన్చార్జి అధికారి సురేష్ కుమార్, డీవీఎం మల్లికార్జున గౌడ్, మండల అధికారులు,పర్యాటక అధికారులు,యోగ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.-

# ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి..

**విశాఖ పట్టణం చీఫ్ బ్యూరో మే 30 పల్లెవెలుగు** ఏసీబీ కి చిక్కిన మహిళా డీసీటీవో, మరో ట్రాన్స్ పోర్ట్ యజమాని. శుక్రవారం నాడురూ.25వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఇరువురిని అదుపులో తీసుకొని విచారిస్తున్న ఏసీబీ అధికారులు కొనసాగుతున్న సోదాలు.





# క్రికెట్ క్రీడా ప్రాచీనమైనది



**పాములపాడు మే 30 (పల్లెవెలుగు ).** -:క్రికెట్ యొక్క ఆవిరావేం చాలా ప్రాచీన కాలంలో ప్రారంభమైందని వివేకానంద ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ , జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఆర్ఎస్ సార్ గోపాల్ అన్నారు మండల కేంద్రమైన పాములపాడు లో జడ్పీ హై స్కూల్ క్రీడ మైదానంలో జిల్లా స్థాయి క్రికెట్ శుక్రవారం పోటీలు ఐకాన్ టీం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పాములపాడు మండల టిడిపి నాయకులు, టెలికం అడ్వైజరీ బోర్డు డైరెక్టర్ రమేష్, టిడిపి నాయకులు మధు క ృష?, అజంతా వైన్స్ శంకర్ గౌడ్, డాక్టర్ ఎం రాజు, ఫిజికల్ డైరెక్టర్ సాయి క ృష? పాల్గొన్న సభలో ఆయన మాట్లాడుతూ క్రికెట్ ప్రారంభమైన క్రికెట్ క్రీడా చరిత్ర ఇంగ్లాండ్లో 16వ శతాబ్దం మధ్యభాగంలో ప్రారంభమైందన్నారు క్రికెట్ మొదట ఇంగ్లాండ్లోని సౌతెర్న్ ఇంగ్లాండ్ ప్రాంతాలలో చిన్న పిల్లలు ఆడే ఆటగా ప్రారంభమైందన్నారు 17వ శతాబ్దానికి వచ్చేసరికి పెద్దవారూ ఈ ఆటలో ఆసక్తి చూపడం ప్రారంభించారు. మొదటి క్రికెట్ మ్యాచ్ (18వ శతాబ్దం లో విస్తరించిందన్నారు 1744లో మొట్టమొదటి క్రికెట్ మ్యాచ్కి సంబంధించిన నిబంధనలతో విశ్వక్రీడగా మారింది అన్నారు 19వ శతాబ్దం నాటికి క్రికెట్ బ్రిటన్ నుండి ఇతర దేశాలకు విస్తరించింది %--% ముఖ్యంగా బ్రిటీష్ వలస రాజ్యాల్లోకి విస్తరించిందన్నారు భారతదేశం, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ మొదలైన దేశలో క్రికెట్ పటిష్టమైందన్నారు ఇండియా లో 18వ శతాబ్దం చివరలో ముంబయిలో క్రికెట్ మొదలైంది. 1877లో ఇంగ్లాండ్ %జం% ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ జరిగింది. ఇప్పుడు క్రికెట్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిందన్నారు

# యోగాంధ్ర-2025 కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలి...!!



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడపచీఫ్ బ్యూరో, మే 30: పల్లెవెలుగు** ఈనెల 21 నుండి జూన్ 21 వరకు"యోగాంధ్ర- 2025" మాసోత్సవాల్లో నిర్వహించే అన్ని కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. నెల రోజుల పాటు "యోగాంధ్ర- 2025"పై నిర్వహించే వివిధ కార్యక్రమాలు, పీఎం-సూర్యఘర్ పథకం, ఎన్టీఆర్ వైద్యసేవలు, స్వఛతేంధ్ర, హరితాంధ్ర, హౌసింగ్ తదితర అంశాలపై.. శుక్రవారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితిసింగ్ పాల్గొన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ.. 11వ యోగా దినోత్సవం సందరరేగా విశాఖపట్నంలో జరగబోయే కార్యక్రమంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని దీనికి రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది హాజరయ్యే లక్ష్యంతో అధికారులు ప్రజలను ప్రోత్సహించాలన్నారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్-2047 లో పేర్కొన్న విధంగా ఆరోగ్య ఆంధ్రను నిర్మించడానికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాపై గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీలను నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలోని ప్రధాన మునిసిపాలిటీలలో, ప్రతి గ్రామంలో యోగ రోడ్డులను ప్రజలందరికీ తెలియజేసి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలందరూ యోగా చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఆదివారం ఉదయం పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని సంస్థాగత, పబ్లిక్ ప్రదేశాల్లో జిల్లాలో యోగా క్యాంపెయిన్ లను నిర్వహించాలన్నారు. ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ యోగ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా మే 30, 2025: ఒంటిమిట్ట దేవాలయ ప్రాంగణంలో, దక్షిణ ద్వారము ఉద్యానవనంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. 2. జూన్ 5, 2025: సిద్దవటం కోట వద్ద3. జూన్ 12, 2025: శిల్పారామంలో4. జూన్ 18, 2025: గండికోట కోట/లోయ వద్ద ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమాల్లో ఆయా ప్రాంత ప్రజలు విస్త ృతంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు. యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. మాస్టర్ ట్రైనర్స్ ట్రైనింగ్ పూర్తి చేయడం జరిగిందని, గ్రామస్థాయిలో యోగాపై నిర్వహిస్తున్న కాంపిటేషన్స్ సీరియస్ గా నిర్వహించాలన్నారు. ప్రత్యేకించి ఫ్యామిలీ యోగా




నిర్వహణలో భాగంగా మూడు కేటగిరీలు కలిసి పాల్గొనేలా చూడాలన్నారు. జూన్ 10వ తేదీ వరకు ఆశక్తి కలిగిన ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.. సచివాలయ సిబ్బంది మీ ఇంటివద్దకే వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. కాగా ఈ రోజు (జూన్ 30వ తేదీ) వరకు మొత్తం 3,06,034 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సంఖ్య ఇంకనూ పెరగాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజల్లోకి పూర్తిస్తాయిలోకి తీసుకెళ్లాలని, అందుకు సంబంధించి ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించాలన్నారు. స్వఛతేంధ్ర, హరితాంధ్ర కార్యక్రమంలో భాగంగా.. జూన్ 5వ తేదీన పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని.. జిల్లాలో విస్త ృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అందుకోసం జిల్లా అటవీ శాఖ, అన్నీ మున్సిపాలిటీల కమిషనర్లు, ఎంపిడివోలు, డ్వామా అధికారులు, ఎన్జీవోలు, అనుబంధ శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. అన్ని గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సీపీవో హాజరతయ్య, డిపివో రాజ్యలక్ష్మి, డిఆర్డీఏ, డ్వామా, మెప్మా పీడీలు రాజ్యాలక్ష్మీ, అదిశేషారెడ్డి, కిరణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గంగుల కుటుంబం



**చాగలమర్రిప్రతినిధి మే 30 పల్లెవెలుగు** చాగలమర్రి మండలం, గొడిగనూరు వైఎస్ఆర్సీపీ గ్రామ నాయకులు మరియు ఎంపీటీసీ పత్తి నారాయణ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి గంగుల సుదర్శన్ రెడ్డి, కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి సతీమణి గంగుల ఇందిరమ్మ కుమార్తె గంగుల అవంతిక రెడ్డి మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు షేక్ బాబూలాల్, గణేష్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి,గంగుల రామిరెడ్డి,సిరివెళ్ల సలాం, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను నిలువునా మోసం చేస్తున్న కార్పొరేట్ మాఫియా

**కడప పల్లెవెలుగు ప్రతినిధి మే 30**

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో జీవో నెంబర్ 1,42 అమలుకు చర్యలు తీసుకోవాలి రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారువిద్యను వ్యాపారం చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్న యాజమాన్యాలకి అమ్ముడుపోయిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కిన కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యంపేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునపే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడురం ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలంఅడ్మిషన్ కోసం డొనేషన్లు 3500 నుంచి 6000 వరకు వసూలు చేస్తున్నారన్నారు ఎల్కేజీ విద్యార్థికి 31,000 ఫీజా విద్యార్థి తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో జలగల్ల పిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బాత్రూంలను తలపించే తరగతి గదులు ఉన్న పర్మిషన్ల అర్హత లేని ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందదం సాధ్యమా ఫీజు స్ట్రక్చర్ ను నోటీసు బోర్డులో డిస్ప్లే చేయాలి యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యాసంస్థలోనే అమ్మకానికి పెట్టిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలి 25 శాతం ఉచిత నిర్బంధ విద్యను ప్రతి పాఠశాలలో అమలు చేయాలిఒక్క పాఠశాలకు కూడా ప్లే



గ్రౌండ్ లేదు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కైపు రామాంజనేయులు, %=ాఖీ% జిల్లా పప్పు శెట్టి రెడ్డి సాయి, నాయకులు పత్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# భారీ గంజాయి పట్టివేత..

**హైదరాబాద్ కేంద్రంగా....**
**-లారీలో తరలిస్తున్న సుమారు రూ.22 లక్షలు విలువజేసే 730 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న తూర్పుగోదావరి జిల్లా పోలీసులు**
**-వివరాలు వెల్లడించిన దేవరపల్లి సీఐ బీ నాగేశ్వర నాయక్**

**తూర్పు గోదావరి జిల్లా, దేవరపల్లి చీఫ్ బ్యూరో మే 30 పల్లెవెలుగు** లారీలో అక్రమంగా రవాణా చేస్తున్న 730 కేజీల గంజాయిని తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెంలో పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 22 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి దేవరపల్లి సీఐ బీ నాగేశ్వర నాయక్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ కు చెందిన కర్రే శ్రీశైలం (ఏపీ 16 టీఎక్స్ 5319) లారీలో ఒడిస్సా మల్కాన్ గిరి ప్రాంతానికి వెళ్ళి గంజాయి తీసుకుని హైదరాబాదులో నర్సిరెడ్డి, యాదయ్యలకు సప్లై చేస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తామని ఆశ చూపారు. దీంతో శ్రీశైలం మల్కాన్ గిరి వెళ్ళి గంజాయిని తన లారీ సీక్రెట్ కాబిన్ లో నింపుకున్నాడు. తెలంగాణా కు రవాణా చేయటానికి హైవే మార్గంలో దేవరపల్లి మీదుగా వెళుతుండగా డైమండ్ జంక్షన్ దాటిన తరువాత గోల్డెన్ ఫిష్ ధాబా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ అక్రమ గంజాయి రవాణా గుట్టు బయట పడింది. గోల్డెన్ ఫిష్ ధాబా దగ్గర హైవే రోడ్డులో బైక్ ను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళుతున్న జంట అక్కడికక్కడే మ ృతిచెందారు. దీంతో లారీ డ్రైవర్ శ్రీశైలం (ముద్దాయి) లారీతో సహా కొవ్వూరు నుంచి నల్లజర్ల పోవు ఎన్హెచ్ 16 సర్వీసు రోడ్డు పక్కన యర్నగూడెం గ్రామ శివార్లలో ఇటుకల బట్టి వద్ద ఎవరికీ కనబడకుండా లారీని పార్క్ చేశాడు. తమకు అందిన సమాచారం మేరకు గంజాయితో ఉన్న లారీని స్వాధీనం చేసుకుని, ముద్దాయి ని అరెస్టు చేసినట్టు సీఐ నాగేశ్వర నాయక్ తెలిపారు. ఈ కేసులో హైదరాబాదు కు చెందిన నర్సిరెడ్డి, యాదయ్యలను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. లారీలో ఉన్న 18 గంజాయి మూటలు (730 కేజీలు), లారీ, ఒక సెల్ ఫోన్, వెయ్యి రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. ముద్దాయిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించామన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన దేవరపల్లి ఎస్సై, హెచ్సీ వీ చక్రవర్తి, వీ చంద్రశేఖర్, ఆరగవీ రమణ, షేక్ సలీం, పీ రామారావు లను జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.




# నందవరం లోని ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్లు



**ఫీజుల పై తీసుకోవాలనీ తాహాశీల్దార్ కు వినతి,,**

**నందవరం పల్లెవెలుగు మే 30** నందవరం లో ఉన్న ప్రైవేట్ స్కూళ్లలలో అడ్మిషన్ ఫీజుల వసూలు పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున తాహాశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు విఘ?,కాసిమ్, సమీర్ తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో డొనేషన్ వసూలు చేయడం ప్రభుత్వ నిబంధనాల విరుద్ధమని, అంతేకాకుండా జీవో నెంబర్ వన్ ప్రకారంగా ఫీజులు వసూలు చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రు లు తో గవర్నమెంట్ వాడిని ఏర్పాటు చేసి ఆ కమిటీని బయట నోటీసు బోర్డులో ఉంచాలని,ఆ తర్వాత ఆ స్కూల్లో పిల్లలకు మౌలిక సదుపాయాలు కల్పించి ఫీజులు వసూలు చేయాలని జీవో నెంబర్ :1 ప్రకారంగా ఉండాలని వారు తెలిపారు. గవర్నమెంట్ బాడీ ఏర్పాటు చేయకుండా పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయకుండా ఇష్టం సారంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ స్కూల్ లపై చర్యలు తీసుకుని వాటిని సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

## ఘనంగా సిఐటియు 55వ ఆవిరావ్ దినోత్సవం




**కేసముద్రం, మే 30(పల్లెవెలుగు:** శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీ సెంటర్లో సిఐటియు 55వ ఆవిరావే దినోత్సవాన్ని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు ఆధ్వర్యంలో సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జయరాజు మాట్లాడుతూ 1970లో మే 30న సిఐటియు ఆవిరావేం జరిగిందని, నాటి నుండి నేటి వరకు ప్రజల, కార్మికుల, రైతులతో పాటు సబ్బండ వర్గాల పక్షాన నిలబడి నిరంతరం వారి హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ మంగీలాల్, బిర్రు కనకలక్ష్మి సుంచు కొమురయ్య, సుంచు శ్రావణ్, జాటోత్ శ్రీను, బి.వీరు నాయక్, తోడేటి సుగుణ, మోరపాక సత్తమ్మ, తేళ్ల సుజాత, దుర్గం వెంకటమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల బడిబాట కరపత్రావిష్కరణ.




**కేసముద్రం, మే 30 పల్లెవెలుగు):** కల్వల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల కరపత్రావిష్కరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు ఉపయోగపడేలా విద్యార్థుల తల్లిదండ్రులు చొరవ తీసుకుని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ప్రధానోపాధ్యాయులు నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం, బీతి సత్యనారాయణ, తండ సదానందం, ఎం.యాకాంబ్రం, కొప్పుల శంకర్, నాగరాజు, ఉదయ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్...
## మరో వీడియో విడుదల చేసిన భారత సైన్యం

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలతో కూడిన ఒక ప్రత్యేక వీడియోను భారత సైన్యం తాజాగా విడుదల చేసింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ఉగ్రవాద శిబిరాలను మన సైనిక దళాలు ఎలా ధ్వంసం చేశాయో ఈ వీడియోలో స్పష్టంగా చూపించారు. వివరాల్లోకి వెళితే, మే 7వ తేదీన భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరిట మెరుపు దాడులు నిర్వహించింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతీకార చర్యగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో, పాకిస్థాన్ భూభాగంలోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని వాటిని పూర్తిగా నేలమట్టం చేసినట్లు సైన్యం పేర్కొంది. ఈ దాడులకు సంబంధించిన కీలక ద ృశ్యాలను ఇప్పుడు వీడియో రూపంలో ప్రజల ముందు ఉంచింది. సైన్యం విడుదల చేసిన ఈ వీడియోలో ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన అనేక కీలక అంశాలను పొందుపరిచారు. పహల్గాం దాడి అనంతరం కేంద్ర ప్రభుత్వం, సైన్యం తీసుకున్న తక్షణ చర్యలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాల వివరాలు ఇందులో ఉన్నాయి. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేస్తున్న ద ృశ్యాలు, ఆపరేషన్ విజయవంతమైన తీరును కళ్లకు కట్టినట్లు చూపించారు.

## టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ సమావేశం

**10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తెలిపారు.**



**ములుగు జిల్లా బ్యూరో(పల్లెవెలుగు మే 30** శుక్రవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి టెలి కానారేన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..** పరీక్షల నిర్వహణలోఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ప్రశాంతమైన వాతావరణ%శీ%లో నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు, జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 74 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని, పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను ద ృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపిందాలని తెలిపారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీఈఓ పాణి, డిఎంహెచ్ గోపాల్ రావు , ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి అప్పని జయదేవ్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## ములుగు మున్సిపల్ కమిషనర్ గా సంపత్...!

**ములుగు జిల్లా బ్యూరో(పల్లెవెలుగు మే 30** ఎన్నో ఏళ్లుగా గ్రామపంచాయతీ గా ఉన్న ములుగు అభివ ృద్ధిలో ఆమడ దూరంలో ఉన్న ములుగు మండలాన్ని ములుగు జిల్లా కేంద్రంగా రూపుదిద్దుకుంది . కాలానుగుణంగా మార్పులు చేర్పుల్లో భాగంగా ఇటీవల నూతన మున్సిపాలిటీల ఏర్పాటులో భాగంగా ములుగు మున్సిపాలిటి గా ప్రభుత్వ చొరవతో మారింది. మున్సిపాలిటీగా మారిన ములుగులో రానున్న కాలంలో అభివ ృద్ధి పరుగులు పెడుతుందనిపలువురుఆశాభావంవ్యక్తంచేస్తున్నారు. నూతనంగా ఏర్పాటైన ములుగు మున్సిపాలిటీ కమిషనర్ గా సంపత్ శుక్రవారం విధుల్లో చేరారు... గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించిన సంపత్ ప్రమోషన్ పై ములుగు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నేటి నుండి ఆయన మున్సిపాలిటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తారు. అని తెలిపారు



## అంగరంగ వైభవంగా శివ కుమార్ లక్ష్మీ మౌనికల వివాహం.



**శిరివెళ్ల :-** శిరివెళ్ల మండల కేంద్రములోని యాదవ కాలానికి చెందిన టి లింగన్న నాగ మల్లమ్మ గారి జైస్ట కుమారుడు శివ కుమార్ లక్ష్మీ మౌనిక ల వివాహం నంద్యాల ఆర్ కే ఫంక్షన్ హాల్ లో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వివాహానికి పలువురు అధికారులు ప్రముఖులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరైన అతిధులు నిండు నూరేళ్లు ఆదర్శ దంపతులుగా పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని బంధుమిత్రులు నిండు మనసుతో ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరికి పలు రకాల రుచికరమైన వంటలు వడ్డించి పసుల బ్రదర్స్ ఆతిథ్యం కల్పించి అభిమానాన్ని చాటుకున్నారు.

## హాస్పిటల్లో ప్రమాదానికి గురైన ఆర్.బి వెంకట బాలాజీని ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్న వైయస్సార్ పి జిల్లా ఉపాధ్యక్షులు వై, ప్రదీప్ రెడ్డి



**నందవరం పల్లెవెలుగు మే 30** ఎమ్మిగనూరు సాయిరాం ఆసుపత్రిలో రోటేవేటర్ నందు ప్రమాదంకు గురై, చికిత్స పొందుతున్న నందవరం మండలం హాలహార్వి గ్రామానికి చెందిన ఆర్ బి వెంకట బాలాజీని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి కలిసి, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుంటూ, త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## వార్డు కౌన్సిలర్ నీలకంఠ నూతన గృహప్రవేశానికి జిల్లా వైఎస్ఆర్పి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లెవెలుగు మే 30** ఎమ్మిగనూరు మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ నీలకంఠ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు..

## జాబ్ మేళాకు విశేష స్పందన




**గుంతకల్ మే 30పల్లెవెలుగు ప్రతి నిధి** గుంతకల్లులోని శ్రీ సాయి మహిళా డిగ్రీ కళాశాలలో ఏపీ ఎస్ఎస్ఈసీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా శుక్రవారం నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 13 ప్రముఖ కంపెనీలు పాల్గొనగా, 264 మంది నిరుద్యోగులు హాజరైనట్లు నిర్వహకులు తెలిపారు.. 98 మందికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు తెలిపారు. కొంతమందికి టాటా సంస్థ వెంటనే నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో అధికారులు, కంపెనీల ప్రతినిధులు, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముమ్మరంగ వాహనాలు తనకి




**నారాయణఖేడ్ మే /30/ పల్లెవెలుగు** నాకల్ గిద్ద మండలం మొరిగి చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్ఐ సాయిలు మండల పరిధిలోని మోర్గి చౌరస్తాలో శు క్రవారం నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి నాగల్ గిద్ద ఎస్సై సాయిలు సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు ఈ సందరరేగా పళ్ళు వాహనాలను ఆపి ముమ్మరంగా తనకి నిర్వహించారు

## ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు ఆమ్మితే కఠిన చర్యలు.





**కేసముద్రం, మే 30 పల్లెవెలుగు:** కేసముద్రం మండల కేంద్రంలోని పలు విత్తన, ఎరువుల షాప్ లలో మండల టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎరువులు, విత్తన దుకాణాలలో బిల్ పుస్తకాలు, స్టాక్ రిజిష్టర్ లు, కంపనీల ప్రిన్సిపుల్ సర్టిఫికెట్ లు తప్పనిసరిగా ఉండాలని మండల వ్యవసాయాధికారి వెంకన్న అన్నారు. విత్తనాలను అధిక ధరలకు అమ్మినా, నకిలి విత్తనాలు అమ్మినా కఠిన చర్యలుంటాయని ఎస్ఐ మురళీధర్ రాజ్ అన్నారు.

# రైతులకు పంట రుణాలు, రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారులకు రుణాలు సకాలంలో అందించాలి.






### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ములుగు జిల్లా బ్యూరో( పల్లెవెలుగు: ) మే 30** పంటల సాగు ప్రారంభంకానున్న నేపథ్యంలో, రైతులకు పంట రుణాలు సమయానికి, రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల సకాలంలో రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో పేద, మధ్య తరగతి కుటుంబాలు వ్యవసాయం, తదితర రంగాల ద్వారా ఆదాయం సమకూర్చుకుంటాయి. అలాంటి వారికి రుణాలు ఎంతగానో అవసరం.. బ్యాంకుల ద్వారా మంజూరు కాకుంటే అధిక వడ్డీకి బయట అప్పుచేసి పెట్టుబడి పెడితే కష్టార్జితం మొత్తం అప్పులకు కట్టే వడ్డీకే సరిపోతుందని, రాజీవ్ యు వ వికాసం పథకం అమలులో బ్యాంకుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి బ్యాంకర్ల ద్వారా దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయిన అనంతరం, ఎంపికైన లబ్ధిదారుల జాబితా బ్యాంకులకు వచ్చిన వెంటనే ఏలాంటి ఆలస్యం లేకుండా యూనిట్లు గ్రౌండింగ్ చేయా లని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కోసం కాస్మెటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేయ డానికి బ్యాంక్ శాఖలు విద్యార్థులకు బ్యాంక్ ఖాతాలు తెరవాలని, డెబిట్ కార్డులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సంపత్ రావు అదనపు జెసి ( ఎల్ బి) గోమతి మేడమ్ రిజర్వు బ్యాంకు ప్రతినిధి, చంద్రశేఖర్ ఏజీఎం నాబార్డ్ సుబ్బారావు ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్, వరంగల్ రూరల్, ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, బీసీ వెలాఫేర్ అధికారి రవీందర్ రెడ్డి, డి సి ఓ సర్దార్ సింగ్, బ్యాంకర్స్, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు




# రాష్ట్రంలో ఏకైక జిపిగా ఉన్న ములుగు జిల్లాను మున్సిపాలిటీగా జీవో విడుదల చేసిన ప్రభుత్వం







**ములుగు జిల్లా బ్యూరో,( పల్లెవెలుగు: ) మే 30** ప్రస్తుతం ములుగు జిల్లాను మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ కమీషనర్ డాక్టర్ టి.కె. శ్రీదేవి ఈ నెల 28వ తేదిన జీవో నంబర్ 801298-3/2025/ఎఫ్1ను విడుదల చేశారు. 29వ తేది నుండి ములుగు, జీవింతరావుపల్లి, బండారుపల్లి గ్రామాల పరిధిలలో మున్సిపల్ చట్టాలు అమలులోకి వస్తాయని జీవోలో పొందుపర్చారు. మున్సిపల్ చట్టం 2019లోని సెక్షన్ 53లో పేర్కొన్న విధులను నిర్వహించేందుకు ములుగు మున్సిపాలిటీని గ్రేడ్-3 అధికారిని ములుగు మున్సిపల్ కమీషనర్గా నియమించాలని జీవోలో సూచించారు. అందుకు అనుగుణంగా పోస్టింగ్ కోసం వేచి ఉన్న గ్రేడ్-3 అధికారి అయిన జె. సంపత్ను ములుగు మున్సిపాలిటీ కమీషనర్గా నియమించారు. అదేవిధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమీషనరేట్ పరిధిలో టాక్సేషన్ ఆఫీసర్గా పనిచేస్తున్న వై. రామక ృష?ను ములుగు మున్సిపల్ టాక్సేషన్ ఆఫీసర్గా నియమించారు.

**29 నుండి అమల్లోకి వచ్చిన మున్సిపల్ చట్టాలు** తెలంగాణ మున్సిపాల్ 2019 ప్రకారం ములుగు మున్సిపాలిటీ ఏర్పడగా ఈ నెల 29వ తేది నుండి ములుగు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ చట్టాలు అమలులోకి వచ్చాయి. మున్సిపాలిటీ పరిధిలో జమ ఖర్చులు నిర్వహించేందుకు ' ములుగు మున్సిపాలిటీ మున్సిపల్ కమీనర్' పేరుతో జాతీయం చేయబడిన ఏదైనా బ్యాంకులో కొత్త ఖాతాను తెరవడంతో పాటు ప్రస్తుతం ములుగు గ్రామపంచాయతీ పేరుతో ఉన్న ఖాతాలను మూసివేయనున్నారు. కార్యాలయ భవనంతో పాటు ఇతర బోర్డులపై ములుగు మున్సిపాలిటీ బోర్డులను ఏర్పాటు చేయనున్నారు.

ములుగు మున్సిపాలిటీ పేరుతో పరిష్కరించాల్సిన తీర్మాణాల ప్రయోజనాల కోసం తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 కింద నమోదు చేసేందుకు కొత్త మినిట్స్?? బుక్ను తెరవనున్నారు. గ్రామపంచాయతీల వివరాలతో పాటు అందులో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను, జీపీల పరిధిలోని స్థిర,చరరాస్తుల వివరాలను చూపించే ప్రకటన, గ్రామపంచాయతీ పన్నులతో పాటు పన్నులు కాని వాటిని చూపించే ప్రకటన, జీపీ పరిధిలలో కొనసాగుతున్న పథకాల వివరాలు, చెల్లించాల్సిన పన్నులు, సామగ్రి వివరాలను నమోదు చేయనున్నారు. గత 3 సంవత్సరాలలో జీపీల పరిధిలో నిర్మాణమైన భవనాలు, లేఔట్ అనుమతులను మున్సిపల్ పరిధిలోకి మార్చనున్నారు. పైన పేర్కొన్న వివరాలన్నింటిని నివేదిక రూపంలో ఈ నెల జూన్ 10వ తేదిలోగా ప్రభుత్వానికి మున్సిపాలిటీ కమీషనర్ సమర్పించాల్సి ఉంటుంది.

**20 వార్డులతో మున్సిపాలిటీ ఏర్పాటు** ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బండారుపల్లి, జీవంతరావుపల్లి జీపీలను విలీనం చేసి 20 వార్డులతో ములుగు మున్సిపాలిటీని ఏర్పాటు చేశారు. ములుగు గ్రామపంచాయతీ పరిధిలో పాల్సాబ్పల్లి, రంగారావుపల్లి, ప్రేమ్నగర్, మాధవరావుపల్లి గ్రామాలు ఉన్నాయి. జీవంతరావుపల్లిలో గణేష్లాల్పల్లి శివారు గ్రామం ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ములుగులో 16వార్డులు, 4 శివారు పల్లెలతో కలుపుకొని 12,135 జనాభా 9422 ఓటర్లు ఉన్నారు. అదేవిధంగా బండారుపల్లిలో 12వార్డులలో 3187 జనాభా 2,436 ఓటర్లు ఉన్నారు. జీవంతరావుపల్లి గ్రామంలో శివారు పల్లెతో కలుపుకొని 8వార్డులు, 1,211 జనాభా 628ఓటర్లు ఉన్నారు

# బుల్లెట్ గాయాలతో పోలీసులకు చిక్కిన మహిళ మావోయిస్టు.. కీడో

**మావోయిస్టు నేత మిలిటరీ చీఫ్ దామోదర్ కు రక్షణ దళంలోని సభ్యురాలు**

**ఆమెకు రహస్యంగా వైద్యం చేపిస్తున్న పోలీసులు...**

**ఇప్పటికే ఆమె వద్ద నుండి సమాచారం సేకరించిన పోలీసులు**


**ములుగు జిల్లా బ్యూరో( పల్లెవెలుగు: ) మే 30** ఏటూర్ నాగారం మండలంలోని నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి, తెలంగాణ మిలిటరీ చీఫ్ బడే చోక్కరావు అలియాస్ దామోదర్ మొదటి అంచ రక్షణ దళంలో పనిచేస్తున్న మహిళ మావోయిస్టు మడకం చిట్టి(19) అలియాస్ కీడో పోలీసులకు బుల్లట్ గాయాలతో పట్టుబడింది. మహిళ మావోయిస్టు చిట్టికి ఎడమ కాలిలో బుల్లెట్ తగలడంతో వెంకటాపురం మండలం కొంగాల అటవీ ప్రాంతంలోని చెట్టు వద్ద సేద తీరుతుండగా కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు పట్టుబడినట్లు తెలిసింది. మావోయిస్టు చిట్టీ అలియాస్ కీడో మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా దామోర గ్రామానికి చెందిన మడకం మాయ, అడిమి దంపతుల కూతూరు మడకం చిట్టి అలియాస్ కీడో పార్టీ పట్ల అకర్షితురాలై 2022లో చేరింది. పార్టీ కార్యకలపాల్లో చురుకుగా పాల్గొనడంతో పార్టీ మావోయిస్టు నేత దామోదర్ రక్షణ దళంలోని మొదటి అంచె భద్రత కమిటీ సభ్యురాలుగా నియమించింది. ఈ క్రమంలో ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దులోని కర్రెగుట్టలో ఈ నెల 8వ తేదీన పోలీసులకు, మావోయిస్టులకు ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఎదురు కాల్పుల్లో దామోదర్ మొదటి అంచ రక్షణ దళంలో పనిచేస్తున్న మహిళ మావోయిస్టు చిట్టికి ఎడమ కాలుకు బుల్లెట్ గాయం తగిలి పోలీసులకు పట్టుబడగా పోలీసులు అమెను అదుపులోకి తీసుకోని ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాయబంధం గోత్తికొయగూడెంలో రహస్యంగా ఉంచి ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. రహస్యంగా చికిత్స... దామోదర్ దళంలో మొదటి అంచన రక్షణ దళంలో పనిచేస్తున్న కీలక



సభ్యురాలైన చిట్టికి పోలీసులు గోత్తి కోయ గూడెంలో ఉంచి రహస్యంగా చికిత్స అందించడం వెనుక పోలీసుల వ్యూహం అర్థం అవుతుంది. బడే చోక్కరావు అలియాస్ దామోదర్ రక్షణ దళంలో పనిచేస్తున్న కీలక సభ్యురాలు చిట్టికి మావోయిస్టు కార్యకలపాలకు సంభందించిన కీలక సమాచారం తెలిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో చిట్టికి వైద్యం అందించి అరోగ్యం కుదటపడిన తర్వాత ఆమె నుండి మావోయిస్టు పార్టీ కార్యకలపాలకు సంభందించిన కీలక సమాచారాన్ని సేకరించడమే పోలీసుల లక్ష్యంగా తెలుస్తుంది.

## తేటతేనియలొలుకు తెలుగు – శ్రీకృష్ణదేవరాయలు

**మంత్రాలయం మే30 పల్లెవెలుగు: (ప్రతినిధి)** భాష తెలుగు అంటే కేవలం ఒక భాష కాదు, అది రాజభాషగా ఉపయోగించిన చక్రవర్తులు. గౌతమీపుత్ర శాతకరి? పేరు తెలుగు గర్వానికి నిదర్శనం. విజయనగర సామ్రాజ్యం తెలుగు వెలుగుల యుగం శ్రీక ృష?దేవరాయల పాలనలో తెలుగు సాహిత్యం, కళలు, ఆర్థిక వ్యవస్థలు అదుతేంగా అభివ ృద్ధి చెందాయి. ఆయనే ఆముఖమాల్యద రచించిన మహాకవి కూడా. దేశభాషల అందు తెలుగు లెస్స అనే పలుకు అప్పుడే పుట్టింది. తెలుగు సాహిత్యం శతాబ్దాల ప్రకాశం. నన్నయ్య, తిక్కన్న, ఎర్రప్రగడ నుండి విశ్వనాథ, శ్రీశ్రీ వరకు తెలుగు సాహిత్యం అనేక కవులను,రచయితలను ప్రసవించింది. ప్రతి శతాబ్దానికీ మనభాష గొప్ప పండితులను అందించేది. స్వాతంత్ర్య పోరాటంలో తెలుగువీరులు అల్లూరి సీతారామరాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి తెలుగువాళ్ళు బ్రిటిష్ సామ్రాజ్యానికి కంటిమీద కునుకులేకుండా చేసారు. వారి త్యాగం మనచరిత్రలో అక్షరాలా చిరస్థాయిగా నిలిచిపోయింది. తెలుగు ప్రజల ఆధునిక పయనం ఇంజినీరింగ్, సైన్స్, రాజకీయాలు, సినిమా, సాంకేతిక రంగాల్లో తెలుగు వారసత్వం సాగే గొప్ప పేరు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు భారత సంస్క ృతిని ప్రసారం చేస్తున్నారు. సమాప్తి: తెలుగు చరిత్ర అంటే చీకటి మూలల్లో ఉన్న తారలు కాదు, అది వెలుగుతున్న జ్యోతి. మనం తెలుగు వారమని గర్వపడాలి, తెలుగుని ప్రేమించాలి, మన చరిత్రని తదితరులకు చెప్పాలి.తేటతేనియలొలుకు తెలుగు భాష



## మీరు అడిగిన ప్రశ్న సహదేవునికి భవిష్యత్తు తెలుసు కోగల శక్తి ఉందా?



**మంత్రాలయం మే30 (పల్లెవెలుగు: ప్రతినిధి)** శ్రీక ృష్ణుడు అది చేయించు కున్నాడా? ఇది కేవలం ఒక ఆసక్తి కాదు. ఇది భవిష్యవాణి, ధర్మ, బంధుత్వం, నిస్సహాయత, బాధ్యత, మౌనం అనే ఎన్నో ఆత్మీయ భావాల సమ్మేళనం అయిన ప్రశ్న. భారతీయ పురాణాలలో సహదేవుడు పాండవులలో చిత్తశుద్ధి గలవాడు, శాంతమైన మనసుతో ఉండేవాడు. అతనికి ఒక ప్రత్యేకమైన శక్తి ఉంది "సర్వజ్ఞత" ఇది ఒకశాపం వలె వస్తుంది, ఒక వరంలా కాక. ఎందుకంటే తెలిసినది మాట్లాడలేక పోవడం కంటే పెద్ద బాధ మరొకటి ఉండదు. మనం జీవితంలో కొన్ని విషయాలు ముందే ఊహించ గలిగిన అప్పుడు కూడా, వాటిని మాట్లాడలేక నోరుమూసు కోవాల్సివచ్చినప్పుడు, మనం ఎంతగా లోపల తలపడతామో, అదేపరిస్థితి సహదేవునిది. ఒక పురాణకథ ప్రకారం సహదేవుడు తన తల్లి మాద్రి మరణించినప్పుడే భవిష్య వాణి చేసే శక్తిని పొందాడని చెబుతారు. ఆశక్తి వల్ల అతను భవిష్యత్తును స్పష్టంగా చూడగలడు. కానీ ఈశక్తిని ఉపయోగించడం నిషిద్ధం. ఎందుకంటే ఇది ధర్మ సంకటంలోకి తీసుకువెళ్ళే శక్తి. ఇక్కడే శ్రీక ృష?డు రంగప్రవేశం చేస్తాడు. శ్రీక ృష?డు నైతిక విలువలకు ప్రతీక. అతడు సహదేవుని భవిష్యత్తు శక్తిని గుర్తించి, ఆయనతో ప్రమాణం చేయించుకున్నాడట నీవు నీకు తెలిసిన భవిష్యాన్ని ఎప్పుడూ ఎవరికీ ఎప్పటికీ చెప్పకూడదని. ఎందుకంటే కర్మ యాంత్రికతను చెడగొట్టకుండా, ప్రతిమనిషి తనవిధి మీద నడవాలి. ఇదే గీతాసారం 'కర్మణ్యేవాధికారస్తే, మా ఫలేషు కదాచన మన దైనందిన జీవితాల్లో చూస్తే ఒకతల్లి తనబిడ్డపై ప్రేమ ఉన్నప్పటికిని, కొన్ని విషయాలు ముందే తెలిసినా చెప్పకుండా ఊరుకుంటుంది. ఎందుకంటే అది చెప్పడం వల్ల బిడ్డ బలహీనంగామారుతాడు. అలాగే, ఒక డాక్టర్ తనపేషెంట్ పరిస్థితిని బాగా తెలుసుకుని, కానీ ఆబాధను ఊహించి కొన్ని విషయాలు తేలికగా చెప్పేందుకు ఇష్టపడతాడు. ఇదే మానవతా ధర్మం. అలాంటిది సహదేవుని స్థితి ఎంత హ ృదయ విదారకంగా ఉండేదో ఊహించండి. కరు?డు తన సోదరుడు అని తెలుసు, కానీ చెప్పలేదు. ద్రౌపదిని పంచభార్యగా మారతుందని ముందే తెలుసు, కానీ మౌనంగా ఉండాలి. శ్రీక ృష?డే తనకు చివరికి విష?వు అవతారమని తెలుసు, కానీ అంతవరకు చెప్పలేదు. ఇది వేదన, ఇది భవిష్య జ్ఞానపు బాధ. ఇది వేదకాలం నుంచే వచ్చిన తత్త్వం జ్ఞానం అంటే బాధ్యత. ఇక్కడ మనకు రెండు ప్రశ్నలు రావచ్చు. ఈభవిష్య జ్ఞానం వరమా శాపమా? మనం ఇలాంటివి నమ్మాలా? మన సమాజంలో నేటికీ పుట్టగొడుగులా పలానా బాబా చెబుతున్నాడట అనే వార్తలు ఉంటాయి. కానీ శాస్త్రీయంగా చూస్తే, భవిష్యవాణి అనేది జ్యోతిషం, బౌద్ధతత్త్వం, తాంత్రికం అన్నీ కలిసిన ఒక అంశం. కానీ ఇది సమాజ నిర్మాణంలో ఒక ధైర్యం ఇచ్చే ప్రక్రియగా మారింది. మన పూర్వీకులు భయపడకుండా ఉండేందుకు, అనూహ్య సంఘటనలకు ముందుగా మనస్సు సిద్ధం పరచేందుకు ఈకథల ద్వారా మానవ మేధస్సును పెంచారు. సహదేవునికి తెలిసినా, చెప్పలేకపోవడం వల్లనే మహాభారత యుద్ధం జరిగింది. ఎందుకంటే, మనిషి తన కర్మనుబట్టి నడవాలి. అన్వేషించకూడదు. మనం మన బాధలను ముందుగా తప్పించుకోవడానికి భవిష్య వాణిని ఆశించే ప్రయత్నం చేస్తాం. కానీ నిజంగా ధైర్యం అంటే తెలిసినా తట్టుకునే శక్తి. ఈకథలో సహదేవుడు ఒక నిరాడంబరుడు, అహంకారం లేని, జ్ఞానముతో నిండిన మనిషిగా నిలుస్తాడు. అప్పుడు మనకో గుర్తు రావాలి ప్రపంచంలో ప్రతినిజం ఒక్కప్పుడు మౌనంగా ఉంటుంది, అది బయటకు రావాల్సిన సమయం వచ్చినప్పుడు . ఒక తత్వం ఉండగలగడం గొప్ప శక్తి.

## అరుణా చలం తమిళనాడు లో ఉన్న శైవ క్షేత్రం.



**మంత్రాలయం మే30 (పల్లెవెలుగు: ప్రతినిధి)** పంచ భూతలింగాలలో ఒకటి ఇది. అరుణాచలంలో శివుడు అగ్ని లింగంగా వెలిసాడు. అందుకే గరాలేయంలో అర్చకులు చెమటతో తడిసి కనిపిస్తారు. అంతరాలయ దర్శనం చేసుకున్న భక్తులకు కూడా ఈవేడి అనుభవంలోకి వస్తుంది. అరుణాచలంలో ఉన్న శివుడిని అరుణాచ లేశ్వరుడు అని పిలుస్తారు. ఈస్వామి దేవేరిగా పూజలు అందుకుంటున్నది ఆపీత కుచాంబ. మిగిలిన క్షేత్రాలను దర్శిస్తే మాత్రమే పుణ్యం. కానీ అరుణాచలాన్ని స్మరిస్తే చాలు పుణ్యం వస్తుంది. "కాశ్యాంతే మరణం ముక్తి: స్మరణాత్ అరుణాచలం" అని అంటారు. కాశీలో మరణిస్తే ముక్తి కానీ అరుణాచలాన్ని స్మరిస్తే చాలు ముక్తి లభిస్తుంది. తమిళంలో ఈక్షేత్రాన్ని 'తిరువణా?మలై' అని పిలుస్తారు. అరుణాచలం అనే కొండ వుండడం వలన ఈక్షేత్రానికి ఆపేరు వచ్చింది. ఇది ఒక వైపు నుంచి చూస్తే నంది ఆకారం లో కనిపిస్తుంది. ఇది విశ్వానికి మేరువుగా వ్యవహరిస్తుంది అని భక్తుల నమ్మకం. ఇప్పటికీ ఈ అరుణాచలం కొండలో మేధో దక్షిణామూర్తి కొద్ది మందికి దర్శనం ఇస్తారు అని కూడా చెపుతారు. కార్తీక దీప ఉత్సవానికి అరుణాచలం ప్రసిద్ధి. కార్తీక పౌర?మి రోజున అరుణాచల క్షేత్ర వీధులు క్రిక్కిరిసి కనిపిస్తాయి. చాలా మంది సిద్ధ పురుషులు నేటికీ ఇక్కడ కనిపిస్తారు. అరుణా చలంలో గిరి ప్రదక్షిణ చేస్తే ముక్తి లభిస్తుంది అని భక్తుల ప్రగాఢ విశ్వాసం. రమణ మహర్షిని సూదంటు రాయి లాగా ఆకర్షించిన క్షేత్రం ఇది. అప్పట్లో రమణ మహర్షి కూడా గిరి ప్రదక్షిణ తరచూచేసేవారు. ఇక్కడ రమణాశ్రమం ఉంది. ఇక్కడ గదులు దొరుకుతాయి. ఈరమణాశ్రమం సాధకులను సిద్ధ స్థితికి తీసుకుపోగల ప్రసిద్ధ ప్రదేశం. పాల్ బ్రంటన్ లాంటి విదేశీయులు రమణ మహర్షిని సందర్శించారు. పాల్ బ్రంటన్ 'పురాతన భారతదేశం' అనే పుస్తకం రచించాడు. వీలైతే చదవండి. తెలుగు అనువాదం కూడా దొరుకుతుంది. చలం జీవితం మలిదశలో రమణాశ్రమం లోనే ఉన్నారు. రమణాశ్రమం పక్కనే ఉన్న శేషాద్రిస్వామి అనే సిద్ధ పురుషుడి సమాధిని కూడా దర్శిస్తే మంచిది. అరుణాచలశివ, అరుణాచల శివ అరుణాచలశివ, అమర శివ అంటూ అరుణాచలంలో గిరిప్రదక్షిణ చేస్తే సకలపాపాలు పరిహారం అవుతాయి. తిరుపతికి వెళ్ళే యాత్రికులు, చిత్తూర్ నుంచి వేలూర్ మీదుగా అరుణాచలం వెళ్ళవచ్చు. న ఎళీళీణం న చలం అరుణాచలం అని ఆర్యోక్తి. అరుణాచలం వెళితే మీకున్న అన్నీ ఎళీళీణాలూ తీరిపోయి, మీబుద్ధి నిశ్చలంగా మారి సిద్ధి వస్తుందని అరుణాచలేసుల నమ్మకం. అక్కడ రమణ మహర్షి తన దగ్గరకు వచ్చే ప్రజలకు కనిపించడం తప్ప ఎవ్వరితోనూ మాటలాడరని ఒక వాదన.

## వల్లభనేని వంశీని ఆసుపత్రికి తరలించిన పోలీసులు

వైసీపీ నేత, పలు కేసులలో రిమాండ్ ఖైదీగా ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ గత కొన్నిరోజులుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. దీంతో ఆయనను మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రికి తరలించారు. కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన, వైద్య సహాయం కోసం విజ్ఞప్తి చేసుకున్నారు. వంశీ అభ్యర్థనను పరిశీలించిన హైకోర్టు, ఆయనకు విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రిలో చికిత్స అందించేందుకు అనుమతి మంజూరు చేసింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు, విజయవాడ జిల్లా జైలు అధికారులు పోలీసుల సహాయంతో వంశీని ఆసుపత్రికి తరలించారు. ఆయనకు అవసరమైన వైద్య పరీక్షలు చేసి, చికిత్స అందించనున్నారు. అయితే, వల్లభనేని వంశీ ఆసుపత్రికి చేరుకున్న సమయంలో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వంశీని ఆసుపత్రి లోపలికి తీసుకెళుతున్న ద ృశ్యాలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులకు, ఆసుపత్రి సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com